www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం ఆగస్టు 7 2024

ఆటో డ్రైవరును అభినందించిన కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: గుడిపాల మండలం,189- కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవరు జి.రమేష్ బాబు కేరళ రాష్ట్రం వరద బాధితుల కొరకు కేరళ సహాయ నిధికి తన రోజు వారి కూలి నుండి రూ.3,300లను విరాళంగా సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆటో డ్రైవర్ రమేష్ బాబు దాతృత్వాన్ని అభినందించారు.

మహిళలకు ఆర్థిక చేయూత

జిల్లా గ్రామీణాభివృద్ధి లక్ష్యం : జిల్లా గ్రామీణాభివృద్ధి పిడి తులసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్
గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు పొదుపును అలవాటు చేసి సంఘాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థికాభివృద్ధి చెందేలా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు అండగా నిలుస్తోంది.. ముఖ్యంగా మహిళల్లో చైతన్యం తీసుకొచ్చి ఒకరిపై ఆధారపడకుండా స్వశక్తితో ఎదిగేందుకు ఉన్న అవకాశాలను కల్పించడంతోపాటు స్థానికంగా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొనేలా ఆర్థిక ప్రోత్సాహం అందిస్తోంది. ఇందుకోసం 10 నుంచి 15 మంది సభ్యులతో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి తులసి తెలిపారు.. ప్రజాశక్తితో ఆమె మాట్లాడుతూ..

జిల్లాలో 8,29,09 మంది సభ్యులున్నారు. సంఘుల్లోని సభ్యులు వివిధ బ్యాంకుల్లో పొదుపు చేస్తున్నారు. వీరికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతోంది. బ్యాంకుల నుంచి పొందిన రుణాలతో స్వయం ఉపాధి చిరువ్యాపారం, పాడి ఆవుల పెంపకం వంటివి చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలి. పాదర్శకంగా ఉండేలా జిల్లా సమాఖ్య ఏర్పాటు చేయడం జరిగింది. సంఘం సభ్యులు వారి పొదుపు లావాదేవీలు ఆడిటింగ్ చేసేలా జిల్లా సమాఖ్య కూడా ఆడిటింగ్ నిర్వహించి ఎప్పటికప్పుడు లెక్కలు తెలపాల్సి ఉంటుంది. మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేలా నవోదయం పత్రిను నడపడం జరుగుతోంది. జాతీయస్థాయిలో నవోదయం పత్రికకు పలు అవార్డులు సాధించడం జరిగింది.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. సామాజిక ఫించన్ల పంపిణీ జిల్లాలోని 5,60,785 వివిధరకాల సామాజిక పింఛన్లు పొందుతున్నారు. 45 నుండీ 60 సంవత్సరాలు కలిగిన ఎసీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు చేయూత పథకం ఆర్థిక చేయూత అందిస్తున్నాం. ఆసరా పథకం ఈ పథకం ద్వారా స్వయం సహాయ సంఘాల్లోని సభ్యులకు రుణమాఫీ కల్పించడం జరుగుతుంది. సున్నా వడ్డీ స్వయం సహాయ సంఘాలు బ్యాంకుల్లో తీసుకుంటున్న రుణాలకు సున్నావడ్డీ ప్రభుత్వం నుండీ తిరిగీ చెల్లిచండం జరుగుతోంది. బీమా 18 సంవత్సరాల నుండీ 70 సంవత్సరాలు పైబడిన వారీ బీమా చేయడం జరుగుతోంది. ఈ పథకంలో చేరిన వారు సహజమరణం చెందితే లక్ష రూపాయులు ప్రమాద మరణానికి ఐదు లక్షలు చెల్లించడం జరుగుతోంది. స్వయం సహాయ సంఘాల కుటుంబ యజమానిపై బీమా చేయాల్సి ఉంటుంది. తోడు ఈపథకం చిరు వ్యాపారులు అంటే తోపుడు బండ్లపై విక్రయాలు చేసేవారు, చిరు దుకాణం, చేతివృత్తుల వారికి రూ. 10 వేలు సున్నావడ్డీపై పొందే అవకాశముంది. బిఎంసియు మండల సమాఖ్యల పర్యవేక్షణలో బల్క్‌మిల్క్ సెంటర్లు నిర్వహిస్తున్నాం. రోజువారీ జిల్లాలోని బిఎంసియుల ద్వారా 2.59 లక్షల లీటర్లు సేకరిచడం జరుగుతోంది. చిత్తూరు ఉమ్మడి జిల్లాలో రోజువారీ 2024- 25లో 25,94,46 లీటర్లు సేకరించాలనే లక్ష్యంగా పెట్టుకున్నాం. దీన్ దయాల్ పథకం ద్వారా జిల్లాలో 2023- 24లో 544మంది నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరిగింది. 1,207 మంది నిరుద్యోగ అభ్యర్థులకు డైరెక్టర్ ప్లేస్‌మెంటు ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించడం జరిగింది. అలాగే సంపూర్ణ గృహ పథకం, హౌసింగ్ లోన్సు, ప్రత్యామ్నాయ జీవనోపాధులు, చేయూత మహిళా మార్టులు ఏర్పాటు చేశాం.

ఆశాలపై పనిభారం తగ్గించాలి

హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి- వికోట
ఆశా కార్మికులపై పనిభారం తగ్గించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు కోరారు. మండల కేంద్రమైన వీకోటలో మంగళవారం అంగన్వాడీలు ఆశా వర్కర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ గంగరాజు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన ఆశా కార్మికులపై పనిభారం పెరుగుతున్నదని, చేయకూడని పనులు కూడా వీరి దగ్గర చేయిస్తూ ఇబ్బంది పెట్టడం సరైనది కాదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఆరోగ్యాలు కాపాటంలో కీలకపాత్ర పోషిస్తూ ప్రభుత్వ పథకాలన్నీ కూడా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తున్నారు. ఇలాంటి వారి సమస్యలను పరిష్కారం చేయడంలో పాలకుల నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ స్కీమ్‌కి బడ్జెట్లో వందల కోట్లు తగ్గించడం దారుణమన్నారు. బడ్జెట్లో కొత్త విధించడం వలన ఆశాల బలోపేతానికి ఎలా అని ప్రశ్నించారు. జిల్లాలో అనేకచోట్ల ఆశా డే సందర్భంగా కార్మికులను కింద కూర్చోబెట్టడం దారుణమనానరు. ఆశా డే లక్ష్యాన్ని నీరుగారిస్తూ ఆశాలతో చర్చించకుండా అధికారులు వారి పనిని వీరికి బదలాయించడానికి ఉపయోగించుకుంటున్నారని దీనిని మార్పు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆశా డే సందర్భంగా ఆశా కార్మికుల సమస్యలపై చర్చించాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఆశా కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా అధికారి సమన్వయ కమిటీ సమావేశం జరిపి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో అక్కడక్కడ రాజకీయ వ్యవస్థలు ఉన్నాయని ప్రభుత్వం వాటిపై దృష్టిపెట్టి వాటిని మానుకోవాలని పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మండల కమిటీ ఎన్నిక

వి కోట ఆశా కార్మికుల యూనియన్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షురాలుగా లక్ష్మి, కార్యదర్శిగా సుబ్బలక్ష్మి, కోశాధికారిగా కవితతో పాటు తొమ్మిది మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా, మండల కార్యదర్శి అనిత, నాయకులు శ్యామల, జీవిత పాల్గొన్నారు.

అటవీ సిబ్బందికి
ఏనుగుల కదలికలపై శిక్షణ

శిక్షణా కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది

ప్రజాశక్తి - రామకుప్పం: అటవీ సిబ్బందికి ఏనుగుల సంరక్షణ, మావటీలకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం జిల్లా డీఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం ననియాల ఏనుగుల సందర్శన కేంద్రంలో శిక్షణ కార్యక్రమంలో డిఎఫ్ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీ ఏనుగులు పంట పొలాల వైపు రాకుండా వాటి కదిలికలను కనుగొనేందుకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కుప్పం డివిజన్ కడ అధికారి వికాస్ మర్మత్ ఏనుగుల సందర్శన కేంద్రాన్ని, ఎకో టూరిజం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ సరిహద్దు ప్రాంతాల్లో రైతాంగం పండిస్తున్న పంటలపై పడి ఏనుగులు అపార నష్టం కలిగిస్తున్నాయని, గ్రామాల సరిహద్దుల్లో స్వైరవిహారం చేస్తూ ప్రజల ప్రాణాలను బలికొంటున్నాయని, దీన్ని నియంత్రించేందుకు అటవీ అధికారులు సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకొని అటవీ లోతట్టు ప్రాంతంలోని ఏనుగులు ఉండేలా ఆహార భద్రత నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కుప్పం రేంజర్ జయశంకర్, డిఆర్‌ఓలు ధనుంజయులు, పుల్లయ్య, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, పరదర్శి నరసింహులు, రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, నేతలు చిన్నకృష్ణ, మనోహర్, సుబ్రీ, మురళి, పలువురు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రభావతి దేవి

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ శీలంవారిపల్లి ఇర్లపల్లి గ్రామంలో జ్వరంతో మృతి చెందిన పూర్ణిమ (11) కుటుంబాన్ని మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని ప్రభావతిదేవి పరామర్శించారు. విద్యార్థికి ఎన్ని రోజులుగా జ్వరం ఉంది.. ఏఏ ప్రాంతాలలో వైద్యం చేయించారన్న వివరాలు పూర్ణిమ తల్లి ఈశ్వరమను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎంహెచ్వో మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యం భారిన పడినప్పుడు వెంటనే 108 వాహనం ద్వారా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యసేవలు పొంది అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేస్తారని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జ్వరంతో ఇబ్బంది పడుతున్న పూర్ణిమను పలు ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తల్లిదండ్రులు వైద్యం కోసం

పూర్ణిమ తల్లిని మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఓ

తీసుకెళ్లారని ప్రభుత్వ ఆసుపత్రికి మాత్రం బాలిక పరిస్థితి విషమించిన సమయంలో తీసుకుని వచ్చారని అలా కాకుండా ఎవరైనా మొదట ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకొని అక్కడే సేవలను చూసి తర్వాత ఇతర ఆసుపత్రులకు వెళ్లాలని కోరారు. అనంతరం గ్రామంలో ఉన్న 54 కుటుంబాల వారిని మాట్లాడి దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించి అందరికీ మాత్రలు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి అనిల్ కుమార్, అసిస్టెంట్ డిఎంఓ రామచంద్రారెడ్డి, సోమల వైద్యాధికారి జయసింహ, ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీదేవి, సిహెచ్ఓ అమర్నాథ్, పంచాయతీ కార్యదర్శి వైద్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

పరామర్శించిన పలమనేరు ఆర్డీఓ మనోజ్ రెడ్డి

పలమనేరు ఆర్డిఓ మనోజ్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఇర్లపల్లికి చేరుకుని పూర్ణిమ తల్లిదండ్రులను పరామర్శించారు. జరిగిన సంఘటనపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్ణిమ తల్లిదండ్రులకు వ్యవసాయ భూమి ఇస్తామని ఆర్డీవో తెలిపారు. దీంతో దంపతులు తమకు తమ బిడ్డ తిరిగిరాని లోకాలకు వెళ్లిందని మీకు ఏది న్యాయం అనిపిస్తే అలా చేయండని కన్నీటితో తెలిపారు. వీఆర్వో, డీటీలతో మాట్లాడి వారికి ఆమోదయోగ్యమైన న్యాయమైన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇన్చార్జి ఎంపీడీవో, ఈవోఆర్డి లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి జయశంకర్, వైద్య బృందం పాల్గొన్నారు.

పూర్ణిమ తల్లితో మాట్లాడుతున్న ఆర్డీవో

కోగిలేరు గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి

సర్పంచ్ రమేష్ బాబు

ప్రజాశక్తి- పెద్దపంజాణి
మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ రమేష్ బాబు ఎనలేని సేవలు అందిస్తున్నారు. 2021 ఫిబ్రవరి నెలలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రమేష్ బాబు 330 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తర్వాత పంచాయతీ పరిధిలోని ప్రధాన సమస్యలపై దృష్టి సారించారు. ముఖ్యంగా గ్రామాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన జలజీవన్ మిషన్ నిధులు సుమారు రూ.16లక్షల వ్యయంతో పంచాయతీ పరిధిలోని బసవరాజు కండ్రిగ, గుడ్లంవారిపల్లి, పొట్టగానిపల్లి, చీకలదిన్నేపల్లిలో మంచినీటి పైపు లైను ఇంటింటికీ మంచినీటి కొళాయి ఏర్పాటు చేయించారు. అలాగే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామాల్లో పర్యటిస్తూ వీధిలైట్లు మరమ్మతులు చేయించడం, పారిశుధ్య చర్యలు వేగవంతం చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతుంటారు. ప్రభుత్వం నుండి ప్రజలకు అందాల్సిన పలు పథకాలను అర్హులందరికీ అందేలా చొరవ తీసుకుని లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందేటట్లు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా జాతీయ గ్రామీణ

ఉపాధిహామీ పథకం ద్వారా బసవరాజుకండ్రిగ నుండి కోగిలేరు చెక్‌పోస్ట్ సమీపంలో వరకు రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాల్లో జ్వరాలు వ్యాప్తి చెందితే వెంటనే వైద్యాధికారులతో సంప్రదించి వైద్యశిబిరాలను ఏర్పాటు చేయించడం, అలాగే గ్రామాల్లో పర్యటించి ప్రజలకు పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతోపాటు పారిశుధ్య చర్యల్లో భాగంగా మలాథిన్ మందును పిచికారీ చేయించడం, దోమల నివారణ కొరకు ఫాగింగ్ చేయడం వంటి చర్యలను చేపడుతున్నారు. ఇటీవలే కేంద్రం మిషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో నీటి



ట్యాంకుల దొర సరఫరా చేస్తున్న త్రాగునీటి నాణ్యతను పరిశీలించి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని సర్పంచ్ పులగంటి రమేష్ బాబు అన్నారు. కోగిలేరు పంచాయతీ గ్రామాల్లో పరిశుభ్రమైన తాగునీరు అందించి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నానని, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు.

రైల్వేస్టేషన్ల అభివృద్ధికి సహకరించండి..

ఇండియన్ రైల్వేబోర్డు చైర్‌పర్సన్‌కు ఎంపి విజ్ఞప్తి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్
చిత్తూరు జిల్లాలోని రైల్వేస్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఇండియన్ రైల్వేబోర్డు చైర్‌పర్సన్‌కి చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని పార్లమెంట్ సమావేశాలకు హాజరైన ఎంపి మంగళవారం ఢిల్లీలోని ఇండియన్ రైల్వే బోర్డు చైర్‌పర్సన్‌ను మర్యాదపూర్వ కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. చిత్తూరు జిల్లా రైల్వేస్టేషన్లలో కనీస వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో ఇండియన్ రైల్వేబోర్డు అధికారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారమార్గాన్ని చూపాలని కోరారు. అలాగే కుప్పం రైల్వేస్టేషన్లో కోచింగ్ టెర్మినల్ను ఏర్పాటు చేయాలని తద్వారా కుప్పం రైల్వేస్టేషన్ ప్రగతికి బాటలు వేసినట్లు అవుతుందని తెలియజేశారు. ఎంపి తెలిపిన సమస్యలపై చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించారు. చిత్తూరు జిల్లాలోని రైల్వేస్టేషన్లు అన్ని రకాల ఆధునికరించేందుకు రైల్వేబోర్డు సమాయత్తమైందని, అనతి కాలంలోనే రైల్వే స్టేషన్లు అన్నీ కూడా ఉన్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటాయని తెలియజేసినట్లు ఎంపి తెలిపారు. రైల్వేస్టేషన్లు అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన వెల్లడించారు.

సంక్షేమ వసతి గృహాల సమస్యలు పరిష్కరించండి: ఏఐఎస్ఎఫ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సంక్షేమ వసతిగృహాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి చలపతి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, గురుకుల పాఠశాలల వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అధికారంలోకి వచ్చి సంవత్సరంలోనే సంక్షేమ వసతిగృహాలకు పెద్దపెట్ట వేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌లు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. నిత్యావసర వస్తువులు ధరలు పెరుగుతున్నప్పటికీ కనీసం కాస్మోటిక్ చార్జీలు పెంచకపోవడం బాధాకరమని వాపోయారు. పెండింగ్లో ఉన్న మెస్‌ఛార్జీలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేసి సంక్షేమ గృహాలను అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈసమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో సెప్టెంబర్ నెల 24వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం అందజేత

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఏనుగుల వలన నష్టపోయిన రైతులు, గాయపడిన ప్రజలకు నష్టపరిహారం అందిస్తున్నట్టు పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ తెలిపారు. మంగళవారం మండల కార్యాలయంలో అటవీ సెక్షన్ అధికారి షబానా తాజ్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో గత రెండు సంవత్సరాల వ్యవధిలో ఏనుగులు పంటలపై దాడులు చేయడంపై నష్టపరిహారం దరఖాస్తు చేసుకున్న రైతులకు నష్టపరిహారం చెల్లిస్తున్నామన్నారు. ఏనుగు దాడిలో గాయాలై చికిత్స చేపట్టిన వారికి చికిత్సకు ఖర్చులను ఇచ్చి ఆదుకున్నట్లు తెలిపారు. తరచూ ఏనుగులు పంటలపై దాడులు చేసి రైతులను నష్టపరుస్తున్నాయని, వీటిని నిర్మూలించేందుకు తగిన ఏర్పాట్లు చేసి ఏనుగు దాడులు పంటలపై ఏనుగు దాడులు జరగనీయకుండా చూడాలని దీనికి ప్రతిపాదనలు పంపాలన్నారు. అనంతరం మండలంలోని 55మంది బాధితులకు రూ.3,89,086లు చెక్కులను పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్, సర్పంచులు కోకా ప్రకాష్ నాయుడు, మురళి, అనిల్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ధరణి, ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.

సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా
నైట్ డ్యూటీలు రద్దు చేయండి: సిఐటియు

ఆర్‌డిఒకు వినతిపత్రం అందిస్తున్న విఆర్‌ఏల సంఘం నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సర్వీస్ రూల్స్ నిబంధనలకు విరుద్ధంగా వీఆర్‌ఏలను రాత్రుల్లో డ్యూటీలు వేయడాన్ని వెంటనే రద్దు చేయాలని, మహిళా వీఆర్‌ఏలకు రాత్రి డ్యూటీలు వేయడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి సురేంద్రన్, విఆర్‌ఏల సంఘం నాయకులు లక్ష్మణ్, షేక్ అప్జల్, వినాయకుడు మంగళవారం చిత్తూరు ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేంద్రన్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోని వీఆర్‌ఏలకు పనేమో ఎక్కువ జీతం మాత్రం తక్కువ అని, కనీస వేతనాలు ఉత్తుత్తి మాటలే అన్నారు. గ్రామాల్లో వీఆర్‌ఏ ప్రథమం అని చెబుతూ రెవెన్యూ శాఖకు మూలం గ్రామ సేవకులు అని ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటూ ఆచరణలో వారి సమస్యలను పరిష్కరించడం లేదని ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. చిత్తూరు జిల్లాలో ఉన్న విఆర్‌ఒ, వాచ్మెన్ అటెండర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హత ఉన్న వీఆర్‌ఏలకు ప్రమోషన్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చదువుతోపాటు ఆరోగ్యంపై విద్యార్థులు శ్రద్ధ పెట్టాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామలక్ష్మి సూచించారు. మంగళవారం స్థానిక విజయం డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఆరోగ్యం, విద్య, ఆరోగ్య సూత్రాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ నేడు విద్యార్థినులు చదువులతో మానసిక ఒత్తిడికి గురవుతూ వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ పౌష్టిక ఆహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఫాస్ట్ ఫుడ్స్, ఎక్కువగా ఫోన్లు వాడటానికి అలవాటు పడుతున్నారని దీని వలన భవిష్యత్తులో అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం, ఆరోగ్యసూత్రాల మెలకువలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యురాలు ఎంఆర్.అరుణ కుమారి, రెడ్‌క్రాస్ కార్యదర్శి సహదేవ నాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గోపి, జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి పాల్గొన్నారు.

'అపోలో'లో తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అపోలో యూనివర్సిటీకి చెందిన మెడికల్ విద్యార్థులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతల తల్లిపాలు, మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాలలో పోషకాలు, ఖనిజాలు, విటమిన్స్, ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయని తెలిపారు. తల్లిపాల వలన పురిటి బిడ్డలకు రోగనిరోధక శక్తిని అందించడంలో సహాయపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమాన్ని సైకాలజీ విభాగం అధ్యాపకులు పర్యవేక్షించారు.

నేడు విద్యుత్తుకి అంతరాయం

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మెయింటినెన్స్ కోసం బుధవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మహేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను అంతరాయం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

సాయికిరణ్‌కి నివాళి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని బసవరాజ కండ్రిగ గ్రామానికి చెందిన సాయికిరణ్ రోడ్డుప్రమాదంలో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకుని మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి మనోధైర్యంగా వుండాలని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు సర్పంచ్ రమేష్ బాబు, ధనుంజయ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో ఆశాడే సందర్భంగా వైద్య సిబ్బందికి మంగళవారం సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా డాక్టర్ మాట్లాడుతూ యుక్త వయసులో ఉన్న వారికి రక్తహీనత నివారణ, గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం ఆవశ్యకత, తల్లిపాలు, అనుబంధ ఆహారం, చేతులు వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యత, మాతా శిశు సంరక్షణ సేవలు, ఆగస్టు 20తేదీన జరగబోవు జాతీయ నులిపురుగుల నివారణ దినంపై ఆన్లైన్ సేవలు అంటు వ్యాధులు, అతిసార, జ్వరాలపై ఆశలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: యాదమరి మండలం పాచిగుంట ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం గుణశేఖర్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు సుమారు రూ.3వేల విలువైన నోటు పుస్తకాలను వితరణ చేశారు. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ విజయలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ పర్సన్ విజయలక్ష్మీ మాట్లాడుతూ పాఠశాల హెచ్‌ఎం గుణశేఖరన్ గత 8 సంవత్సరాలుగా పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశారని, అనుభవజ్ఞులు బోధించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు.

సదుం తహశీల్దార్ మారూఫ్ హుస్సేన్ బాధ్యతలు

ప్రజాశక్తి-సదుం: మండల తహశీల్దార్‌గా మారూఫ్ హుస్సేన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది ఆయనకు మర్యాదపూర్వకంగా శాలువ కప్పి, అభినందనలు తెలిపారు.

విద్యా ప్రమాణాల పెంపునకు మరింత కృషి

ఎంఈవో శివరత్నమ్మ

ప్రజాశక్తి-సోమల: ప్రభుత్వ పాఠశాలల్లో మరింత విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు ఎంఈవో శివరత్నమ్మ తెలిపారు. మంగళవారం మండలంలోని కందూరు, చెరుకువారిపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాదానాలు రాబట్టారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని వండిపెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

'చట్టాలపై అవగాహన ఉండాలి'

ప్రజాశక్తి-కుప్పం టౌన్: పట్టణంలోని ఎంఎఫ్‌సి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం క్రమశిక్షణ, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పట్టణ ఇన్స్పెక్టర్ జి.టి. నాయుడు పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు క్రమశిక్షణతో కూడిన ప్రవర్తన అవసరకమన్నారు. అలాగే మత్తు, మద్యంకు యువత దూరంగా ఉండాలని సూచించారు. కళాశాలలో ర్యాగింగ్‌కి పాల్పడకూడదని, విద్యార్థులు ద్విచక్ర వాహనాన్ని లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా నడప రాదని, రోడ్డు ప్రమాదాల విషయంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అత్యవసర సమయాలలో 100 లేక 112లకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వాసుదేవ రెడ్డి, గుడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై.రామకృష్ణమ నాయుడు, సీనియర్ అధ్యాపకులు సరిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

'ఉద్యాన పంటలపై అవగాహన కల్పించండి'

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ఉద్యానవన పంటకు ప్రభుత్వం ఇచ్చే రాయితీని గ్రామాల్లో ప్రజలకు వివరించాలని ఏపీడీ శోభన్ బాబు తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాయితీతో అందించే పంటలు మునగ, మామిడి, సపోటా, జామ, డ్రాగన్ ఫ్రూట్, అంజీర, నిమ్మ, చీని, ఆపిల్ బేరి లాంటి చెట్లు గురించి ప్రజల అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి, ఏపీవో చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయాభివృద్ధి సమిష్టిగా కృషి చేయండి: కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వ్యవసాయాభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేసి రైతుల్లో అవగాహన తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఉద్యానశాఖ, సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా బిందు సేద్యం, తుంపర్ల సేద్యంనకు సంబంధించి పరికరాల పంపిణీపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతాంగానికి మేలు చేసేలా అందుబాటులో ఉన్న సాగు నీటి వనరులను సద్వినియోగం చేసుకుని బిందు, తుంపర్ల సేద్యంనకు సంబంధించి పరికరాలను రాయితీపై అందజేసి ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ వార్షిక సంవత్సరంలో లక్ష్యం 21,000హెక్టార్లు కాగా.. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 3,500 హెక్టార్లు లక్ష్యాన్ని పూర్తి చేయాలని, రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించేందుకు రైతులకు అవగాహన చేకూర్చడంలో భాగంగా వ్యవసాయ ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల నియోజకవర్గ, మండల అధికారులు సమిష్టిగా పని చేయాలని, సచివాలయాలలో వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖలకు చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్లు కూడా సమిష్టిగా ఈ లక్ష్యాలను పూర్తి చేసే విషయంలో భాగస్వాములై చురుగ్గా పనిచేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రస్తుతం ఈ- పంట నమోదు జరుగుతోందని, ఈ కార్యక్రమంతో పాటు ఇది వరకే బిందు, తుంపర్ల సేద్యంనకు సంబంధించిన పరికరాలు అవసరమైన రైతులు సమాచారం క్షేత్రస్థాయిలో గల సిబ్బంది దగ్గర ఉంటుందని ఈ విషయాన్ని సమన్వయం చేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా హార్టికల్చర్ ప్లాంటేషన్ లక్ష్యం 7,500 ఎకరాలు కలదని, ఇందులో ఇప్పటికే 5,500 ఎకరాలను గుర్తించడం జరిగిందని, రెండు వేల ఎకరాలను గుర్తించే పనిలో డ్వామా సిబ్బందితో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని డ్వామా పిడి ఎన్.రాజశేఖర్ తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీ కృష్ణ, ఏపీఎంఐపి పిడి బాలసుబ్రమణ్యం, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి శోభారాణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదుపై స్పందించిన కడా పీడీ

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని శివరామాపురం పంచాయతీ నంజంపేట గ్రామ దాఖల సర్వే నెం: 28/1లో విస్తీర్ణం : ఎ 35.70 సెంట్లు బొమ్మగంటి చెరువు భూమిలో ఆక్రమణలు జరిగాయని గ్రామస్తులు కడా పీడీ వికస్ దృష్టికి తీసుకొచ్చారు. సోమవారం కుప్పంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు అందించారు. ఈ విషయంగా కడా పీడీ మంగళవారం మంగళవారం ఉదయం 11గంటలుకు నంజంపేట వద్ద గల చెరువును పరిశీలించారు. పూర్తి చెరువు విస్తీర్ణం ఎ 35.70సెంట్లు భూమిని గ్రామస్తుల సమక్షంలో సర్వే చేసి హద్దులు చూపించాలన్నారు. ఆక్రమణలు ఉన్నపక్షంలో ఆక్రమణ దారులకు నోటీసులు ఇచ్చి తొలగించాలని సూచించారు. పంచాయతీ నిధులతో చెరువుని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా ట్రెంచ్ కొట్టించాలని, చెరువు చుట్టూ మొక్కలు నాటించాలని సూచించారు. తనిఖీలో శాంతిపురం మండల ఉప తహసిల్దార్ కౌలేష్, ఆర్ఐ మధు, మండల సర్వేయరు సురేష్, వీఆర్వో చంగ్రాయులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: జిల్లా కేంద్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. మంగళవారం బెంగళూరులోని రీయూసబుల్ బ్యాగుల తయారీ కంపెనీ ప్రతినిధులతో సమావేశమైయ్యారు. చిత్తూరులో యువతకు ఉపాధి కల్పించేందుకు కంపెనీని స్థాపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బ్యాగుల తయారీ కంపెనీని ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ రవితేజ, ముత్తు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

తూ..తూ మంత్రంగా మండల మీట్



ప్రజాశక్తి-రామకుప్పం: మండల సాధారణ సర్వసభ్య సమావేశంకు సర్పంచులు 6మంది, ఎంపీటీసీ ఏడు మంది హాజరు కావడంతో తూ..తూ.. మంత్రంగా మండల సమావేశం జరిగింది. మంగళవారం మండల పరిషత్ సమావేశం భవనంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ఎంపీటీసీలు, సర్పంచులు చర్యలు తీసుకోవాలన్నారు. 23 పంచాయతీల్లోని గ్రామాల్లో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీలు, తాగునీరు అన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ముద్దనపల్లి, చిక్కుపల్లి తండా గ్రామాల్లో బావి బోర్లు లేక గ్రామ ప్రజలు వ్యవసాయ పొలాల్లో తాగునీటిని ఆశ్రయించాల్సి వస్తుందని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఉన్నతాధికారులకు నివేదించి బావి బోర్లను వేయించి పరిష్కరిస్తామన్నారు. గతంలో చేపట్టిన పనులకు సంబంధించి నిధులు రావాల్సి ఉందని సభ్యులు కోరారు. కాగా మహిళా సర్పంచ్‌ల స్థానంలో వారి కుటుంబ సభ్యులు సమావేశానికి రావటంతో.. ప్రోద్బలంగ వారిని బయటికి పంపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరయ్య, ఉప తహశీల్దార్ దిలీప్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వైసిపి నేతలపై.. టిడిపి శ్రేణుల ఆగ్రహం

- రామకుప్పం మండల కార్యాలయంలో స్వల్ప ఉద్రిక్తత

వైసిపి అధికారం కోల్పోయి రెండు మాసాలు గడుస్తున్న ఆ పార్టీ నేతలు ఇంకా అధికారం ఉన్నట్లు భావిస్తున్నారని టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ కుర్చీలో అర్హత లేని వైసిపి కో-కన్వీనర్, నేతలు కూర్చోవడం సబబు కాదని చెప్పినా.. భీష్మంచి కూర్చున్నారు. ఎంపీడీవో ఈశ్వరయ్య పలుమార్లు మీరు ఇక్కడి నుంచి బయటకు వెళ్లిపోవాలని సూచించిన ఫలితం లేకపోయింది. మధ్యాహ్నం టిడిపి శ్రేణులు ఎంపీడీవో ఆఫీస్ వద్దకు చేరుకొని వైసిపి నేతలను బయటకు పంపించాల్సిందిగా ఎంపీడీవోను కోరారు. దీంతో టిడిపి శ్రేణులు.. వైసిపి నేతలకు వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోయిన ఇంకా ఇంకా ఎంపీపీ ఛాంబర్‌లోని కుర్చీలో కూర్చోవడం ఏంటి అని ప్రశ్నించారు. దీంతో కొంత ఉద్రిక్తతకు దారి తీసింది. స్థానిక పోలీసులు జోక్యంతో వైసీపీ నేతలను కార్యాలయం నుంచి బయటకు పంపించారు. దీంతో టిడిపి శ్రేణులు అక్కడి నుంచి నిష్క్రమించారు.

విద్యా ప్రమాణాల పెంపునకు చొరవ చూపాలి: డీఈవో



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో దేవరాజులు

ప్రజాశక్తి-ఐరాల: విద్యా ప్రమాణాల పెంపునకు చొరవ చూపాలని ఎంఈవోలను జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు ఆదేశించారు. మంగళవారం డీఈవో మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవోలతో మాట్లాడుతూ విద్యార్థుల డ్రాప్ అవుట్ సంఖ్య తగ్గించాలని, మండలంలోని విద్యార్థులకు విద్యా కిట్లు అందరికీ అందాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీపీ పాఠశాల ఐరాలలో ఒకటి, రెండవ తరగతి విద్యార్థులను, అంగన్వాడి బాలబాలికలతో ముచ్చటించారు. అనంతరం విద్యార్థులను గణనీయంగా పెంచినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం మొరంపల్లి కోనగుంట హెచ్ డబ్ల్యు ఎంపీపీ స్కూల్‌ను సందర్శించి, విద్యార్థుల ప్రతిభ పట్ల, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు, హెచ్‌ఎం కోమల, ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు రాజారెడ్డి, లీలావతి, చాముండేశ్వరి, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు ఆత్మస్థైర్యం ముఖ్యం: డీఎస్పీ

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ

ప్రజాశక్తి-గంగవరం: లక్ష్య సాధనకు ఆత్మస్థైర్యం ఎంతో అవసరమని డీఎస్పీ విష్ణు రఘువీర్ అన్నారు. మండలంలోని మదర్ థెరిస్సా విద్యాసంస్థలు ఆధ్వర్యంలో మంగళవారం డిఎస్పి విష్ణు రఘువీర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ రవీంద్రబాబు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలంటే ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. విద్యార్థులు వాస్తవాలను నిర్భయంగా మాట్లాడాలని తల్లిదండ్రులతో అన్ని విషయాల్లో పంచుకోవాలని చదువుతోపాటు క్రీడల్లో కూడా రానించి తల్లిదండ్రులకు తమ గ్రామానికి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, అకాడమీ కనికరి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం

ఎమ్మెల్యేని సత్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం, కార్వేటినగరం: కార్వేటినగరం మండలం, శ్రీ రంగరాజపురం మండలంలోని పాస్టర్లు మంగళవారం అమ్మపల్లి రోడ్డు క్రాస్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. చర్చిలు అసంపూర్తిగా ఉంటే అలాంటి వాటిని గుర్తించి సమస్యలు ఉంటే ఆర్థికంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో క్రైస్తవులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు చెంగ్రాయల్ యాదవ్, రాజేంద్ర రెడ్డి, రమేష్, సోమశేఖర్ యాదవ్, వెంకటమణి, చంద్రమోహన్, తిరుమలయ్య, ప్రసాద్, రుక్కుబాబు, మురళి, రాజా పాల్గొన్నారు.

వీఆర్వో సుధాకర్, ఎర్రయ్యలపై చర్యలు తీసుకోవాలని ధర్నా

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని గండ్రాజు పల్లి గ్రామానికి చెందిన దళితుల భూమిని అగ్రకుల పెత్తందారులకు అడ్డదారుల్లో రికార్డులు సృష్టించిన వీఆర్వో సుధాకర్, ఎర్రయ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో గంగవరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. నాయకులు పార్థసారథి, మణి, రవికుమార్ మాట్లాడుతూ దళితుల భూములు అమ్మకం, కొనుగోలు చేయరాదని చట్టం ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు అగ్ర కులస్తులు ఇచ్చే డబ్బులకు ఆశపడి దళితుడు ఆరెప్ప సర్వే నెంబర్ 189/1లో 1.42 సెంట్లు భూమిని అగ్రకులస్తులైన ధరణి, సుబ్రహ్మణ్యంశెట్టి పై నమోదు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులు తమ భూమి ఆన్లైన్లో నమోదు చేయమని రెండు సంవత్సరాలుగా ప్రాధేయ పడుతున్నా న్యాయం చేయలేని వీఆర్వోలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆరెప్ప భూమిని ఆన్లైన్లో యథాతథంగా కొనసాగించాలని, అగ్ర కులస్తులకు అడ్డదారుల్లో పాసు బుక్కులు చేసిన వాటిని రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, అన్నపూర్ణ, సరస్వతి, లక్ష్మమ్మ, సాంబశివ, శివన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించండి

పెద్దపంజాణి: తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

ప్రజాశక్తి-పెద్దపంజాణి: తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించే విధంగా గ్రామాల్లో చిన్నపిల్లల తల్లులకు అవగాహన కల్పించాలని స్థానిక వైద్యాధికారి టి.మురళి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పలమనేరు సిడిపిఓ మాధవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మురళి మాట్లాడుతూ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను ప్రతి సంవత్సరం 1 ఆగష్టు నుంచి 8వతేది వరకు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి సెంటర్లో వర్కర్లలకు, గర్భవతులకు బాలింతలకు, తల్లిపాల ప్రాముఖ్యతను గూర్చి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తల్లిపాలలో చిన్నపిల్లలకు అవసరమైన పోషకాలు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని ఈ విషయాన్ని చిన్నపిల్లల తల్లులకు తెలపాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ రహీం, ఇందిరా ప్రియదర్శని, సూపర్వైజర్లు శారద, గీతమ్మ అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

వికోట: పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనదని ప్రతి ఒక్కరు గుర్తించాలని బైరెడ్డిపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ మాధవి లత పిలుపునిచ్చారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం బైరెడ్డిపల్లి ప్రాజెక్ట్ వీకోట మండలంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని కొంగాట పంచాయతీ సంతగట్టు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు.

గ్రానైట్ శిల్ప కళాకారుల జీవనోపాధిని పెంపొందిస్తాం..

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం నియోజకవర్గ పరిధిలోని గ్రానైట్ శిల్ప కళాకారుల జీవనోపాధిని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కుప్పం ఆర్అండ్‌బి అథిగృహంలో కుప్పం ఆర్‌డిఓ శ్రీనివాస్ రాజు, జిల్లా పారిశ్రామిక అధికారి సంజీవరాజు, సహాయ కమీషనర్ ఆఫ్ ఎండోమెంట్స్, లక్ష్మి ప్రసన్న, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఓం కార్ రావుతో కలసి కుప్పం నియోజకవర్గంలో శిల్ప కళాకారుల స్థానిక శిల్పుల వాస్తవ అవసరాలను గుర్తించేందుకు సర్వే నిర్వతనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు జూన్ 25, 26 తేదీలలో నియోజకవర్గ పర్యటన సందర్భంగా జిల్లా అధికారులు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక శిల్పులు రూపొందించిన గ్రానైట్ శిల్పాలను ప్రోత్సహించేందుకు, వారి జీవనోపాధిని పెంపొందించేందుకు గ్రానైట్ శిల్పాల తయారీ యూనిట్‌ను, ఎగ్జిబిషన్ కమ్ సేల్ పాయింట్‌ను ఒకే చోట ఏర్పాటు చేసేందుకు అనువైన భూమిని గుర్తించాలని ఆదేశించినట్లు తెలిపారు. కుప్పం ప్రాంతంలో సుమారు 15 నుంచి 20ఎకరాల భూమి, గుర్తించాలని తహశీల్దార్లకు సూచించారు. ముడిసరుకు ఖరీదు, మార్కెటింగ్ సదుపాయాలు, నైపుణ్యం కలిగిన కార్మికులు, నీటి, రవాణా సౌకర్యాల, అప్రోచ్ రోడ్ల, అనువైన భూమిని పరిశీలించాని అధికారులను ఆదేశించారు. గ్రానైట్ క్వారీలు మొదలైన వాటిని శిల్ప కళాకారులను 15రోజుల్లో సర్వే చేసి నివేదిక సమర్పించాలని సంబందించిన అదేశించించారు. గ్రానైట్ శిల్పాలను సమర్థవంతంగా ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌలిక సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందించగలదని తెలిపారు. సమావేశంలో డాక్టర్ సురేష్, మాజీ ఎంపిపి వెంకటేష్, జిల్లా పారిశ్రామిక అధికారి డి.సంజీవరాజు, దేవాదాయ ధర్మాదాయ శాఖా సహాయ కమిషనర్ లక్ష్మీ ప్రసన్న, సుమన్ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

అండర్ రైల్వే బ్రిడ్జిల ఏర్పాటుకు పరిశీలన

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు మండలంలోని సామనతం, వడ్డేపల్లి, అమ్మగారిపల్లి గ్రామాలకు వెళ్ళు మార్గంలో రైల్వే గేట్లు ఉన్నాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ మూడు ప్రాంతాల్లో అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు అధికారులు మంగళవారం అవసరమైన స్థలాలను పరిశీలించారు. అమ్మగారిపల్లి, సామన తం గ్రామాల వద్ద స్థలాలకు కాస్త ఇబ్బందికరంగా ఉన్నట్టు రైల్వే, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి నివేదికలను పై అధికారులకు పంపించి తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

సూపర్ బజార్ కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా ఆర్వీ బాలాజీ... ఉపాధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు ది బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ నూతన కమిటీ ఏర్పాటు మంగళవారం జరిగింది. ఈ నెల 4వ తేదీతో ప్రస్తుత కమిటీ గడువు ముగియడంతో నూతన కమిటీని ఏర్పాటు చేస్తూ సహకార సంఘ కమిషనర్ నుంచి జిల్లా కోపరేటివ్ అధికారికి ఆదేశాలందాయి. ఇందులో 11మందితో కూడిన నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జ్ కమిటీని ఏర్పాటు చేశారు. సూపర్ బజార్ అధ్యక్షులుగా ఆర్.వి.బాలాజీ, ఉపాధ్యక్షులుగా పి.సుధాకర్ రెడ్డి (వి.కోట), సభ్యులుగా కే.చంద్రశేఖర్ రెడ్డి (బైరెడ్డిపల్లి), బి.సత్యమూర్తి (పలమనేరు టౌన్), కట్టా జగదీష్ కుమార్ (పలమనేర టౌన్), కే.శ్రీరాములు (పెద్దపంజాణి), అశ్రఫ్ అలీ (వి.కోట), బి.సెల్వరాజు (పలమనేరు మండలం), టి.శీనప్ప (గంగవరం), టి.రవి (గంగవరం), కే.కోటేశ్వర్లు (పలమనేరు టౌన్)లు ఉన్నారు. ఈ సందర్భంగా స్థానిక సూపర్ బజార్‌లో మేనేజర్ బాలకుమార్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యుల సహకారంతో సూపర్ బజార్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు ఆర్వీ.బాలాజీ పేర్కొన్నారు. అనంతరం పాలకమండలి ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని ఆయన కార్యాలయంలో కలసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ, గంగవరం మండలం నాయకులు పాల్గొన్నారు.

యుద్ధం వద్దు.. శాంతి ముద్దు

- ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం వేణు రెడ్డి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: యుద్ధం వద్దు.. శాంతి ముద్దు అని ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం వేణు రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని టేకుమంద జెడ్పి ఉన్నత పాఠశాలలో హిరోషిమా డేను ఏపీజే కలాం సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేణురెడ్డి, సైన్స్ క్లబ్ ప్రతిపాదకులు షంషీర్ ఖాన్, విజయకుమారిలు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా జపాన్‌కు చెందిన హిరోషిమా నగరంపై ఆగస్టు-6న అణుబాంబు ప్రయోగించడంతో దాదాపు లక్షా యాభై వేల మంది చనిపోయారని, అందువల్ల ప్రతి ఏడాది ఆగస్టు-6 హిరోషిమా డే నిర్వహిస్తారని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచ మానవాళికి మంచి చేకూర్చాలే గాని వినాశనానికి కారణం కారాదని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు "నో వార్" ఆంగ్ల అక్షర ఆకారంలో కూర్చొని "యుద్ధం వద్దు, శాంతి ముద్దు" అని నినాదాలు చేశారు. అనుబాంబుతో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశవులు, దేవకీ, వెంకటస్వామి, జయప్రకాష్ వెంకటరమణ, అన్నపూర్ణా దేవి, శుభలక్ష్మి, సైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఫాగింగ్ యంత్రాల ద్వారా మిలాథిన్ ద్రావణాన్ని పిచికారి చేశారు. దోమల నివారణ కోసం పొగను వీధులలో వదిలారు. పంచాయతీ కార్యదర్శి జయశంకర్ మాట్లాడుతూ దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం మిలాథిన్ ద్రావణాన్ని ఇండ్లలో కాలువలపై పిచికారి చేయడం జరిగిందని వివరించారు. ఆపై ఫాగింగ్ యంత్రం ద్వారా పొగను వీధులలో స్ప్రే చేసినట్టు తెలిపారు. అదేవిధంగా పెద్ద ఉప్పరపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మసూదా బేగం ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు.

తహశీల్దార్‌కి సన్మానం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన అమరనాథ్‌ను టీడీపీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. దుశ్శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ నాయుడు, ధనుంజయలు నాయుడు పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్

ప్రజాశక్తి-పలమనేరు: తిరుపతికి చెందిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.రామకృష్ణారెడ్డి మంగళవారం పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ మేరకు పలమనేరు ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక ఎండోమెంట్ సిబ్బందితో కలసి సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానంలో ఈ నెల 7, 8, 9 తేదీలలో జరగనున్న సహస్ర కలశ కుంభాభిషేకానికి విచ్చేయాలని ఆహ్వానించారు.

వసతి గృహం పరిశీలన

వసతి గృహం వద్ద పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండల కేంద్రంలోని బాలికల వసతి గృహం సోమవారం నీట మునిగిన విషయం విధితమే. కాగా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే మురళీమోహన్ మంగళవారం వసతి గృహాన్ని పరిశీలించారు. తక్కనకుంట నుంచి జంబువారిపల్లి చెరువులోకి వెళ్లేందుకు గల కాలువ చిన్నదిగా ఉండడం వలన తరచూ వర్షాలు పడినప్పుడు నీరు వసతి గృహంలోకి వస్తున్నట్లు గుర్తించారు. దీనిపై కాలువ ఎత్తు పెంచాలని లేక కాలువను శుభ్రం చేసి నీటిని ప్రవహించే విధంగా చూడాలని కలెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీకి తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి బాలికలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు పలువురు పాల్గొన్నారు.

ఎర్రచందనం కేసులో ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ఎర్రచందనం కేసులో ఐదు మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాజకుల్లాయప్ప తెలిపారు. మంగళవారం ఆయన వివరాలను వెల్లడించారు. మండలంలోని పిళ్లారి కుప్పం వద్ద పట్టుకున్న ఎర్రచందనం కేసులో ఐదు మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులు సుదర్శనం(21), బాలాజీ రెడ్డి(32), చరణ్ (29), మోహన్(38), గురవయ్య (39) వీరందరూ పిళ్ళారికుప్పం గ్రామం ఎస్ఆర్ పురం మండలంనకి చెందినవారుగా గుర్తించామన్నారు. వీరందరూ స్నేహితులు వీరు గత నెల 23వ తేదీ సమావేశమై గ్రామానికి దగ్గరలో ఉన్న ఎక్స్ ఆర్మీ రవి కుమార్ యొక్క మామిడి తోపులో డంపు చేసిన ఎర్రచందనం దుంగలను దొంగలించాలని పథకం వేశారన్నారు. 23న రాత్రి 10గంటల తర్వాత అందరూ ఒక ట్రాక్టర్ను తీసుకొని వెళ్లి వాచ్మెన్ లేని సమయంలో 37దుంగలను అక్కడనుండి ట్రాక్టర్లో తరలించి వెంకటాపురం గ్రామానికి వెళ్ళు దారిలో చెరువు పక్కన కొండ కనుమ ముళ్ళ పొదలలో డంప్ చేసినట్లు విచారణలో తేలిందన్నారు. 5తేదీ సాయంత్రం తమకు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి పంచాయితీ దారుల సమీక్షంలో చెరువు వద్దకు వెళ్లి రైడ్ చేసి 37దుంగలను ఐదు మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. వీటి విలువ రూ.7లక్షల ఉంటుందని వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

వేడి నీళ్లలో పడి బాలిక మృతి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ప్రమాదవశాత్తు వేడి నీళ్లలో పడి బాలిక మృతి చెందిన సంఘటన మండలంలో మాంబేడులో జరిగింది. ఇందుకు సంబంధించి బంధువులు తెలిపిన వివరాలు.. మాంబేడు హరిజనవాడకు చెందిన జయచంద్రయ్య కుమార్తె ఉషారాణి (6) ఆదివారం వేడినీళ్లలో పడి తీవ్రంగా గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మంగళవారం వెదురుకుప్పం పోలీసులకు బంధువులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు బంధువులకు అప్పగించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

44వ వార్షికోత్సవ

ఎడివిటి ఫీచర్ - పలమనేరు | ప్రత్యేక సంచిక | 12 పేజీలు | ఆగస్టు 2024

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

DNK POWER CON MIX PVT LTD

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ... ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

Ready Mixed Concrete (RMC) Companies in India Updated List

ప్రజల సహకారంతో
సన్నిహితుల ప్రోత్సాహంతో
ప్రజలకు చేరువతో డి.యన్.కె.
కాంక్రీట్ మిక్సడ్ యూనిట్

ప్రొ॥ డి.యన్.కుమార్
గందరుమాకులపల్లి, వి.కోట మండలం
చిత్తూరుజిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

NHRPCEF NATIONAL

డి.వి. మునిరత్నం
చిత్తూరు జిల్లా అధ్యక్షులు

ఆకాశంలో తొలి తెలుగు అక్షరాన్ని సంధించి,
అవినీతిపరుల గుండెల్లో నిద్రించి,
సమాజ చైతన్యమే ధ్యేయంగా
ముందుకు సాగుతున్న తెలుగు దినపత్రిక
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వేలాయుధం(రాజా)
చిత్తూరు జిల్లా సహాయ కార్యదర్శి

జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మరియు అవినీతి నిర్మూలన సంస్థ (ఎన్‌హెచ్‌ఆర్‌పిసిఈఎఫ్)

డి. సుబ్రమణ్యం – పలమనేరు నియోజకవర్గ అధ్యక్షులు, పలమనేరు
యస్.వి.రవికుమార్ – కోఆర్డినేటర్, పలమనేరు
కె.మోహన్ బాబు – సహాయక కార్యదర్శి, పలమనేరు
సోమరాజు – యూత్ ప్రెసిడెంట్, పలమనేరు
యం.ఆనంద్ – ఉపాధ్యక్షులు, పలమనేరు
శివన్న (మాస్టర్) – కన్వీనర్, పలమనేరు
సాంబ శివ – కో-కన్వీనర్, పలమనేరు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కార్తిక్ రెడ్డి
డిప్యూటీ సి.ఇ.ఓ

AMMACTS

సమాజ అభివృద్ధే లక్ష్యం ... మహిళా చైతన్యమే పరమావధిగా భావించి " మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం (లి)" ను స్థాపించి మహిళలకు పొదుపులు అలవరిచి వారి కుటుంబాలలో వెలుగులు నింపి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు Acts, Ammacts & FinCare Bank లను స్థాపించి ఎంతోమంది మహిళలు, నిరోద్యుగులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాల ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకెళ్ళేందుకు అవకాశం కల్పించారు. అదే స్ఫూర్తితో పేద విద్యార్థులకు ప్రతి యేడు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తూ.... పేద విద్యార్థులకు ఇతోధికంగా సహకారం అందిస్తున్నారు. పేదలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు Acts Mineral Water Plantను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో రోగులకు అవసరమైన సేవలను అందిస్తూ .... పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా **అమ్మాక్ట్స్ సంస్థ** ముందుకెళ్తోంది.

ఇదే స్ఫూర్తితో **44వ వార్షికోత్సవం** జరుపుకొంటున్న **ప్రజాశక్తి** దినపత్రిక యాజమాన్యానికి సిబ్బంధికి శుభాకాంక్షలు తెలుయజేస్తూ ......



మీ -
డా॥ జి. దశరథరెడ్డి,
సి.ఇ.ఓ. అమ్మాక్ట్స్
వి.కోట మండలం,
చిత్తూరు జిల్లా, ఆం.ప్ర.

ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతీక ప్రజాశక్తి

రేణిగుంట ఎస్టేట్‌లో తిరుపతి ఎడిషన్

తెలుగు నేలపై చైతన్య కిరణం ప్రజాశక్తి... 'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'గా సాగుతూ ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి అసలుసిసలైన ప్రతీక.. ఇది అక్షర తూటాలతో అవినీతి, అక్రమాలను చీల్చి చెండాడుతుంది. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడుతుంది. ధనస్వామ్యంపై ధ్వజ మెత్తుతుంది. నిస్సహాయుల తరుపున నికరంగా నిలబడుతుంది. సమాజ మార్పుకు విశేష కృషి చేస్తుంది. అందుకే అది ప్రజల పత్రికగాను, కార్మిక, కష్టజీవుల పత్రికగాను గుర్తింపు పొందింది. ఈ పత్రికకు అడుగడుగునా జన సహాయం అందుతూనే ఉంది. ప్రజలే దీనికి అండాదండ. అన్ని రంగాలకు చెందిన వార్తలు ప్రచురిస్తూ ప్రజాశక్తి ప్రజల ఆదరణ పొందుతోంది. వార పత్రిక నుంచి దిన పత్రికగా, ఆ తరువాత టాబ్లాయిడ్, అనంతరం కలర్ పత్రికగా ఆవిర్భవించింది. ప్రత్యేక అంశాలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివృద్ధి చెందుతోంది. దీనిలో భాగంగానే పత్రిక అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు 44వ వార్షికోత్సవం నిర్వహించుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం.


విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న సుందరయ్య, వేదికపై నంబూద్రిపాద్, మోటూరు హనుమంతరావు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

1980 సంవత్సరపు ఆఖరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలలపాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న 'ప్రజాశక్తి' ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరో వైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమ బెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యవ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చుయంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటి వరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు. రాష్ట్ర కమిటీ ఆ మేరకు ప్రకటన చేసింది. ఆ ప్రకారం 1981 ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు–దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి.

నిజానికి ప్రజాశక్తికి 80 ఏళ్ల చరిత్ర ఉంది. నలభయ్యవ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లో కూడా ప్రజాప్రయోజనాలకు పట్టం కట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్ – ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలిబుచ్చేవారు. చదువురాని వాళ్లను కూడా చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం. ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా ఆ పేరుతోగాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాలరీత్యా 1968 నుంచి దాదాపు పదమూడేళ్ల పాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రిక ప్రచురించడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. దీంతో మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. పుచ్చలపల్లి సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీలవాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇఎంఎస్.నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య.. కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటి పేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున:ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ జయంతి ఉత్సవాలు వచ్చాయి. ఆ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

కొత్త యంత్రం.. నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొస్తున్నది. పార్టీ సంబంధమైన వార్తలను కూడా ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ నుంచి తెచ్చుకున్న పాతమిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్‌సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషి కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి.రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు.

ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికలవారు కూడా హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

ప్రత్యేకతలు - ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రికస్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్టు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ఉండటం వంటి అంశాలపై ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న ఉదాహరణ ఆధునిక తెలుగు జర్నలిజంలో మరి కనిపించదు. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జతచేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేషకృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు హనుమంతరావు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలతో ధీటుగా అది ముందుకు సాగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వామపక్ష లౌకిక శక్తుల ఐక్యతను పెంచడం దాని ప్రధాన నినాదమైంది. అప్పట్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి మద్దతునిస్తూనే విధానపరమైన అంశాల్లో నిక్కచ్చిగా విమర్శలు చేసేది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1997లో విశాఖపట్నంలో మూడో ఎడిషన్ మొదలైంది. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది. 2000లో నాటి చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంతో ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో ప్రజాశక్తి పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, ఒంగోలు, రాష్ట్ర విభజన అనంతరం శ్రీకాకుళం, అనంతపురం ఎడిషన్లు వచ్చాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, పునాది, మారిన దృక్పథం ఇవన్నీ ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి.

1990

ప్రజాశక్తికి మరోమలుపు

కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకున్నది.. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తెగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజినేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది. 1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. దశమ వార్షికోత్సవం వాస్తవానికి రాజకీయంగా, పత్రికాపరంగా కొత్త దశకు సూచన. తర్వాతకాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన 'దిక్సూచి' యూనివర్సిటీ విద్యార్థులను విపరీతంగా ఆకట్టుకుంది.

ప్రశ్నే...ప్రగతికి దిక్సూచి..!

యుగంధర్ బాబు,
జన విజ్ఞాన వేదిక రాష్ట్ర
కార్యవర్గ సభ్యుడు

ప్రజాశక్తి -గంగవరం

అది 9వ తరగతి గది. సైన్స్ మాస్టారు గ్రహణాల గురించి పాఠం చెబుతున్నాడు. "సూర్యునికి భూమికి మధ్య చంద్రుడు అడ్డం వచ్చినప్పుడు, సూర్యకాంతిని చంద్రుడు అడ్డుకోవడం వల్ల సూర్యగ్రహణం ఏర్పడుతుంది.. అలా కాకుండా చంద్రునికి ,సూర్యునికి మధ్య భూమి వచ్చినప్పుడు భూమి నీడ చంద్రుని పై పడడం వల్ల చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. తరగతి గదిలోని రాము ఈ పాఠాన్ని బాగా అర్థం చేసుకున్నాడు. రాము ఎప్పుడూ పాఠాల్ని చాలా బాగా శ్రద్ధగా విని అర్థం చేసుకుంటూ ఉంటాడు.

రాము పాఠశాల నుంచి ఉత్సాహంగా ఇంటికి వెళ్ళాడు. యాదచ్ఛికంగా ఆరోజు చంద్రగ్రహణం. రాము వాళ్ళమ్మ నీళ్లన్నీ పారపోస్తూ, పాత్రలు ఖాళీ చేస్తూ హడావిడి చేస్తుంటుంది. రాము "ఏంటమ్మా ఎందుకు ఇంత హడావిడి చేస్తున్నావు" అని అడిగాడు .'ఈరోజు చంద్రగ్రహణం కదరా' అందువల్ల ఇవన్నీ చేస్తున్నాను. చంద్రున్ని కేతువు మింగుతాడు కదా, అది అరిష్టం. అందుకే ఇల్లంతా శుభ్రం చేస్తున్నాను". అనింది. రాము" అమ్మ అదంతా వట్టిది. మా సార్ చెప్పాడు. భూమి నీడ చంద్రుని పై పడి చంద్రగ్రహణం ఏర్పడుతుంది. అంతేగాని కేతువు మింగడు" అని చెప్పాడు.

రాము వాళ్ళమ్మ రాముని చెంపపై ఫట్టుమని కొట్టి 'రేయ్ అదంతా తప్పు . చంద్రున్ని కేతువు మిగతాడు కాబట్టే గ్రహణం ఏర్పడుతుంది "అని చెప్పింది. తర్వాత రోజు తరగతిలో సైన్స్ టీచరు, రివిజన్ చేస్తూ చంద్రగ్రహణం ఎలా ఏర్పడుతుంది అని రామూని అడిగాడు. రాము వాళ్ళ అమ్మ చెప్పింది గుర్తు చేసుకుంటూ "చంద్రున్ని కేతువు మింగుతాడు సార్ .అందుకే గ్రహణం ఏర్పడుతుంది" అన్నాడు. మాస్టారు ఇంకో చెంపపై కొట్టి ,"అది తప్పురా భూమి నీడ పడుతుంది అప్పుడే చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. రాము రెండు చెంపలు తడుముకుంటూ ఆలోచనలో పడ్డాడు.

వారం తర్వాత ఎంఈఓ ఇన్స్పెక్షన్ కి వచ్చినప్పుడు తరగతిలో ఇదే ప్రశ్న అడిగారు. రాము పైకిలేచి రెండు బుగ్గలు తడుముకుంటూ " సార్ ఇంట్లో అయితే చంద్రున్ని కేతువు మింగుతాడు సార్ .. అదే స్కూల్లో అయితే చంద్రుడి పై భూమి నీడ పడుతుంది సార్. అప్పుడు చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. ఎంఈఓ తెల్లబోయాడు.

ఇప్పుడు చెప్పండి ఏది నిజం? ఏది మూఢనమ్మకం?. భూమి చంద్రునికి అడ్డొస్తుందని ఎన్నో ప్రయోగాలు చేసి, టెలిస్కోప్ నుండి చూసి గెలీలియోనుండి అందరూ కూడా చెప్పి దాన్ని రుజువు పరిచారు. మీరు కూడా సోలార్ ఫిల్టర్ తో గ్రహణం రోజున చూసే ఉంటారు. అదే కేతువు మింగుతుంది అని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు, రుజువులు లేవు. ఊహించి రాసిన పురాణాల్లో, కథల్లో ఉన్నవి నిజం కాదు.దేనికి ఆధారాలు, రుజువులు ఉన్నాయో అదే నిజము. ఆధారాలు, రుజువులు లేకపోతే అది మూడు నమ్మకం అన్నమాట.

దాదాపు 2500 సంవత్సరాల క్రితమే గౌతమ బుద్ధుడు ఈ కింది విషయాల్ని తెలియజేశారు.

- ఏదైనా విషయాన్ని నీవు విన్న వెంటనే నమ్మొద్దు .
- ఏదైనా విషయాన్ని చాలామంది మాట్లాడారు, ప్రచారం చేశారు, కనుక నీవు నమ్మాలని అనుకోవద్దు.
- ఏ విషయం అయినా పెద్దవాళ్ళు చెప్పారు, గురువుగారు చెప్పారు కదా, అని నువ్వు నమ్మవలసిన పనిలేదు.
- ఏ విషయం అయినా తరతరాలుగా, సంప్రదాయంగా వస్తుంది కనుక దాన్ని నమ్మాలి అని అనుకోవద్దు.

ఏ విషయం అయినా సరే పరిశీలించి, వివరాలు తెలుసుకుని, విచక్షణతో నీవు తర్కించుకుని "నిజానికి దగ్గరగా ఉంది .ఆ నిజం చాలా మందికి మంచి చేకూరుస్తుంది, అని భావిస్తే ఆ విషయాన్ని నమ్మొచ్చు" అని బుద్ధుడు పేర్కొన్నాడు.

ఇలా తర్కించాలంటే మొట్టమొదట ప్రశ్నించడం నేర్చుకోవాలి. ఎప్పుడు? ఏమిటి? ఎందుకు? ఎలా? అని ప్రశ్నించాలి .అప్పుడే మనం ఏది నమ్మకమో, ఏది మూఢనమ్మకమో తెలుసుకోవచ్చు.

తెలియని విషయాన్ని తెలుసుకోవాలన్న తపన మనిషి యొక్క సర్వోత్తమమైన ఆశ. ఓ పిల్లవాడు మాటలు నేర్చుకుంటూనే ..ఇది ఏమిటి? అదేమిటి ? అని ప్రశ్నించడం మొదలుపెడతాడు. పెరిగే కొద్దీ ఈ ప్రశ్నలు కూడా పెరుగుతూ పోతాయి. ఆ ప్రశ్నలు.. పాఠశాలల్లో ,కాలేజీలో, పని ప్రదేశంలో... ఇది ఇలా ఎందుకు ఉంది? అది అలా ఎందుకు ఉంది ?అని ప్రతి అంశాన్ని ప్రశ్నిస్తూ తరచి తరచి చూస్తూ పయనిస్తాడు. ఇలా ఈ ప్రశ్నల పరంపర ...వాటి జవాబులే ఈనాటి అనంతమైన ఆధునిక సైన్సు అభివద్ధికి మూలం.

భూమి బల్లపరుపుగా ఉందని, చాపలాగా ఉందని ఎన్నో పురాణాల్లో , ఎన్నో దేశాలలో అమలులో ఉంది. భూమి చుట్టూ సూర్యుడు తిరగడం లేదని ,అది తప్పని , సూర్యుని చుట్టూ భూమి తిరుగుతోందని చెప్పిందానికి బ్రూనోని సజీవ దహనం చేసింది ఈ సమాజం. కానీ ఇప్పుడు మనకు తెలుసు భూమి గోళాకారంగా ఉందని, సూర్యుడు చుట్టూ

భూమి తిరుగుతోందని . ఎన్నో రుజువులు కూడా ఉన్నాయి.

కుటుంబాలలో చిన్ననాటి నుండి పురాణాలు, అశాస్త్రీయ భావనలు తమకు తెలియకుండానే పెంచి పోషిస్తూ ఒక తరం నుండి మరో తరానికి నోటి మాట ద్వారా బట్వాడా అవుతూ ఉంది. వర్షము రావాలంటే అడవులు, చెట్లెంత అవసరమో మీకు తెలుసు. కానీ వర్షం ఇంకెవరి వలనో పడుతుంది అని చెప్తే అది మూఢనమ్మకమే కదా. మెరుపు ఎలా ఏర్పడుతుంది మేఘాలలో విద్యుత్తు ఉద్గారం జరిగినప్పుడు ఏర్పడుతుంది. మరి అలాకాకుండా ఇంకేదో కారణం చెబితే అది మూఢ నమ్మకమే కదా. మీకు ఇప్పటికే తెలిసే ఉంటుంది.. ఏవి నమ్మకాలో ఏవి మూఢనమ్మకాలో.

శాస్త్రీయ భావనతో విషయాలను అర్థం చేసుకోవడాన్ని "శాస్త్రీయ దకృథం" అంటారు. ఈ పదాన్ని నెహ్రూ గారు తన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అన్న పుస్తకంలో వాడారు. ఇదే విషయాన్ని మన రాజ్యాంగంలో ఆర్టికల్ 51లో పొందుపరిచారు." ప్రజలలో శాస్త్రీయ దకృథాన్ని పెంపొందించి, తద్వారా మానవతా వాదాన్ని ,నూతన విషయాల పట్ల జిజ్ఞాసను, సంస్కరణల పట్ల ఆసక్తిని అభివద్ధి చేయాలి" అని పేర్కొన్నారు.

పిల్లలు అందుకే ప్రశ్నించడానికి వెనుకాడకండి. "ప్రశ్నే ప్రగతికి మూలం". ప్రశ్న లేనిదే అభివద్ధి లేదు .ప్రశ్నించకుండా పోతే మనుగడ ముందుకు సాగదు .అందుకే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలలో ప్రశ్నించే గుణాన్ని అభివద్ధి చేయాలి .ప్రశ్నించే వాళ్ళని ఉత్సాహపరచాలి. మరిన్ని ప్రశ్నలు వేసేటట్టుగా తయారు చేయాలి. ప్రశ్నించే వాళ్ళని ఎగతాళి చేయకూడదు, కించపరచకూడదు. వాళ్ళని చిన్నచూపు చూసి వాళ్ళ తష్ణను చిదిమి వేయకూడదు.

ప్రశ్నలు అడగమని ప్రోత్సహించాలి. సొంత సమాధానాలను వెతకమని ఉత్సాహపరచాలి. టీవీలను, వీడియో గేమ్లను పక్కనపెట్టి శాస్త్రీయ కార్యక్రమాల పట్ల ప్రోత్సాహం, ప్రాధాన్యత ఇవ్వాలి. పిల్లలు పెరిగి పెద్దయిన తర్వాత సైన్స్ ను ముఖ్య అంశంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకోవడం ప్రోత్సహించాలి . సైన్స్ లో ఉన్నత చదువులు చదివితే సమాజం పట్ల అవగాహన పెంచడానికి ఆస్కారం ఏర్పడుతుంది. మూఢనమ్మకాలు తగ్గడానికి అవకాశం ఉంటుంది.

సైన్సు ఎంతో అభివద్ధి చెందిన ఈ రోజులలో సైన్స్ ప్రసార సాధనాలను వాడుకుంటూ అశాస్త్రీయ భావనలను, మూఢనమ్మకాలను.. టీవీలలో, సోషల్ మీడియాలో ,వాట్సాప్ లో, యూట్యూబ్ లో ప్రచారాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మీరు జాగ్రత్తగా ఆ అంశాలను గమనించి గుడ్డిగా నమ్మకండి కరోనా వల్ల ప్రపంచమంతా అతలాకుతలమైనప్పుడు, ఎలాంటి నమ్మకాలు, మూఢనమ్మకాలు ప్రజల్ని కాపాడలేదు ,సైన్స్ వల్ల కనిపెట్టిన టీకాలు మాత్రమే ప్రజల్ని కాపాడాయి.

ఆధునిక సైన్స్ సమాజాన్ని నిర్మించడంలో మీరు మాత్రమే ముఖ్యమైన పాత్ర నిర్వహించగలరు. ఎందుకంటే మీరు మాత్రమే ఆలోచించగలరు ,మీరు మాత్రమే ప్రశ్నించగలరు, మీరు మాత్రమే ఎలాంటి ముద్రలు, అపోహలు లేకుండా అందరిని సమానంగా చూడగలరు. మీ ప్రశ్నల ద్వారా... భవిష్యత్తులో మూఢనమ్మకాల రహిత సమాజంలో ఈ దేశం మేల్కోనాలని.. అందుకు మీరందరూ ప్రయత్నించాలని కోరుకుంటున్నాను.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
రఖీబా
మండల వ్యవసాయ అధికారి
పెద్ద పంజాణీ

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఆనంద్ బాబు
A.P.N.G.O
NGO Office President, Gangavaram Mandal,
Chittoor Dist

44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో...
ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక
నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా విలేకరులకు, సిబ్బందికి
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
పుంగనూరు మండలాభివృద్ధి అధికారి
మరియు సిబ్బంది

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎక్సైజ్ కార్యాలయం
పలమనేరు
ప్రజాశక్తి అభిమాని
పలమనేరు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆకాశంలో తొలి తెలుగు అక్షరాన్ని సంధించి,
అవినీతిపరుల గుండెల్లో నిద్రించి,
సమాజ చైతన్యమే ధ్యేయంగా
ముందుకు సాగుతున్న తెలుగు దినపత్రిక
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
రమణ హరి దాము
ప్రజాశక్తి అభిమాని
గంగవరం మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన
పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ...
ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
RWS
Rural Water Scheme
ప్రజాశక్తి - అభిమాని
పలమనేరు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు
44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
గంగవరం మండలం, చిత్తూరు జిల్లా
ఎ.పి.ఓ

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక,
విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం
ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు

శ్రీనివాసులు,
సహాయక మేనేజర్,
బైరెడ్డిపల్లి
నాగరాజు,
మహతి ఫౌండేషన్ చైర్మన్,
బైరెడ్డిపల్లి

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలోని తీర్థం పంచాయతీ పరిధిలోగల కైగల్‌వద్ద గల దుముకురాలు జలపాతం ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోంది. కైగల్ మరిదేవదొడ్డి గ్రామాల మధ్యలో పలమనేరు టు కుప్పం జాతీయ రహదారి నుండి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో కౌండిన్య అభయారణ్యంలో అందాల జలపాతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాధారణంగా వర్షాకాలంలో కురిసే వర్షాలకు జలపాతం ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటుంది. ఈ కాలంలో జలపాతం పక్షులు కిలకిలరావాలతో పర్యాటకులను కనువిందు చేస్తుంది. అంతేకాక కర్ణాటకలో వర్షం కురిసినప్పుడు ఆ జలపాతానికి నీరు వచ్చి చేరుతుంది. ఇది సుమారు 30 అడుగుల ఎత్తు నుండి పెద్దపెద్ద రాళ్లపై జలపాతం దుమకడంతో ఈ జలపాతానికి దుముకురాలు జలపాతం అని పేరు వచ్చింది. గతంలో ఇక్కడ ఎస్‌ఐగా పనిచేసిన రాజేంద్రప్రసాద్ సుమారు రెండు దశాబ్దాల క్రితం ప్రత్యేకచొరవ తీసుకొని జలపాతం కింద శివలింగాన్ని ఏర్పాటు చేయడంతో ఎక్కువమంది ముఖ్యమైన రోజుల్లో ఇక్కడికి వస్తుంటారు. అలాగే పర్యాటకులు జిల్లా నలుమూలల నుండే కాకుండా పక్క రాష్ట్రాలైన కర్ణాటక తమిళనాడు నుండి కూడా ఇక్కడికి ఎక్కువ మంది వస్తుంటారు.

ప్రముఖ పర్యాటక కేంద్రంగా దుముకురాళ్ల జలపాతం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆకాశంలో తొలి తెలుగు అక్షరాన్ని సంధించి,
అవినీతిపరుల గుండెల్లో నిద్రించి,
సమాజ చైతన్యమే ధ్యేయంగా
ముందుకు సాగుతున్న తెలుగు దినపత్రిక
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

హేమచంద్రుడు, ఎ.ఇ.
బైరెడ్డిపల్లి

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి
నిజాన్ని నిర్భయంగా రాస్తూ... ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

పి.తులసీనాథం నాయుడు
తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి
నిర్వాహకులు
పుష్ప
కార్యదర్శి
గంగవరం మండలం, పలమనేరు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక,
విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక
నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు

రాజేంద్ర బాలాజీ
మండల ఎం.పి.డి.ఓ. బైరెడ్డిపల్లి

- పెరిగిన సైబర్ నేరాలు - మోసపోతున్న విద్యావంతులు - పుంగనూరులో బినామీ కార్యాలయాలు

ఆశతో పెట్టుబడి.. మోసాలకు బలి..

ప్రజాశక్తి- పుంగనూరు: తక్కువ పెట్టుబడుతూ ఎక్కువ ఆదాయాలు వస్తాయని ఆశ చూపి లక్షలు స్వాహా చేస్తున్న సైబర్ నేరగాళ్ల రోజురోజుకు పెచ్చు మీరు పోతున్నారు. రూ.1000లు పెడితే రూ.10వేలు, లక్ష రూపాయలు పెడితే రూ.10 లక్షలు లాభం చూపిస్తామంటూ ఆన్‌లైన్ వ్యాపారం అంటూ ఆశ చూపుతారు.. కొందరు వీటిపై మోజుపడి ఒక్కసారిగా అధిక లాభాలు వస్తాయి అని పెట్టుబడులు పెడతారు. అధిక లాభాల పేరుతో సైబర్ నేరగాళ్ల ప్రజలకు ముంచేస్తున్నారు. ఇలాంటి ఆశలు కల్పించి ఈ ఆశని తమ పెట్టుబడిగా సైబర్ నేరగాళ్ల మాయ మాటలతో అమాయకులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. ప్రస్తుతం పెట్టుబడి మోసాలు నిత్యకృత్యమయ్యాయి. ఇలాంటి కార్యాలయాలు పుంగునూరులో పదుల సంఖ్యలో వెలిశాయి. స్టాక్ ఎక్స్ఛేంజ్ పెట్టుబడులు మామూలయ్యాయి. సాధారణ ఉద్యోగుల నుంచి వ్యాపారుల వరకు ఇదొక ప్రత్యేక ఆదాయం మార్గంగా మార్చుకుంటున్నారు. ఈ తరుణంలో సైబర్ నేరగాళ్ల స్టాక్ బ్రోకర్లమని ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమవుతారు. ఈ రంగంలోకి కొత్తగా ప్రవేశించే వారిని ఆకర్షించి ఏ సంస్థ షేర్ ధర ఎంత పెరుగుతుంది.. తమకు తెలుస్తుందని ఉదయం పెట్టుబడి పెడితే సాయంత్రం వరకు లక్షల కళ్ళు చూడబోతున్నది నమ్మిస్తారు. మొదట్లో లాభాలు ఇస్తారు.. నకిలీ షేర్లు మన ఖాతాలో ఉన్నట్లు చూపిస్తారు.. ఇందుకోసం ఒక యాప్ డౌన్లోడ్ చేసుకోవాలంటూ అందులో పేరు ఖాత వివరాలు నమోదు చేసి పెట్టుబడి పెట్టగానే భారీగా లాభాలు వచ్చినట్టు కనిపిస్తాయి.. తద్వారా మరిన్ని పెట్టుబడులు పెడతారు.. తీరా ఆ డబ్బు డ్రా చేసుకుందామంటే మాత్రం వివిధ అడ్డంకులు ఎదురవుతాయి. గట్టిగా అడగటం తదుపరి పెట్టుబడి నిరాకరించడం చేయగని దుకాణం ఎత్తేస్తారు. ఈ కార్యాలయం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం నుంచి అన్ని రకాల అనుమతులు తెచ్చుకుని ప్రారంభిస్తారు. అయితే కొన్ని కార్యాలయాలు మాత్రం అనుమతులు తెచ్చుకుని మరికొన్ని అనుమతులు లేకుండా నడుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

పుంగనూరు కార్యాలయంలో కూడా హైదరాబాద్‌కు చెందిన వారు పెట్టుబడి పెట్టి మోసపోయామని తెలుసుకొని తెలంగాణ సైబర్ పోలీసులు పుంగనూరుకు వచ్చి వారిని అదుపులోకి తీసుకున్న సంఘటనను కూడా ఇటీవల జరిగాయి. అయితే వారిని తీసుకెళ్లిన తర్వాత ఎలాంటి కేసులు లేకుండా తిరిగి రావడం వారు మళ్లీ ఆన్లైన్ వ్యాపారంలో చేపట్టడం జరుగుతుంది.

రూ.50 లక్షలు మోసపోయిన ప్రభుత్వ టీచర్

పుంగనూరులో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఇటీవల రూ.52 లక్షలు ఆన్లైన్లో పెట్టి మోసపోయినట్టు చివరికి తెలుసుకొని పుంగనూరు పోలీసులు ఆశ్రయించింది. ఈమెకు ఓ యాప్ ద్వారా ఆన్‌లైన్ వ్యాపారంటూ పరిచయం కావడం మొదట లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టడం దానిలో రూ.50 వేలు లాభం చూపించారు. అలాగే రెండు లక్షలు పెట్టుబడికి రూ.50 వేలు లాభం రావడం జరిగింది. వ్యాపారంలో మంచి లాభాలు వస్తాయని 5 నుండి 52 లక్షల వరకు పెట్టుబడి పెట్టడం జరిగింది. ఈ విషయం ఇంటిలో కూడా ఎవరికి చెప్పకుండా అధిక లాభం వస్తుంది వ్యాపారం చేసింది. అందులో పెట్టుబడికి గాను కొత్త ఇంటి నిర్మాణం కోసం బ్యాంకు నుంచి తీసుకున్న రుణంలో రూ.10 లక్షలు, తను వద్ద ఉన్న బంగారు నగలు తాకట్టు పెట్టి రూ.10లక్షలు, వడ్డీకి తీసుకొని రూ.10లక్షలు పెట్టడం జరిగింది. ఇలా మొత్తం రూ.52 లక్షలు పెట్టుబడి పెట్టింది. ఈ వ్యాపారం అంతా రెండు నెలల్లో జరిగింది. అసలుతో కలిసి కోటి రూపాయలు వాళ్ళు ఖాతాలో ఉన్నట్టు చూపించారు. రూ.10 లక్షలు డ్రా చేద్దామని ప్రయత్నించగా దీనికి టాక్స్ చెల్లించాలని, ఇంకా వివిధ రకాలుగా రూ.10 లక్షలు మీరు చెల్లిస్తే మీరు డబ్బులు డ్రా చేసుకోవచ్చునివారు మోసపూరిత మాటలు చెప్పారు. దీంతో చివరికి మోసపోయామని తెలుసుకొని పుంగనూరు పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఆన్‌లైన్ వ్యాపారానికి రాజకీయ నేతలు అండ. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇస్తామంటూ బోర్డులు ఏర్పాటు చేసుకుని పుంగనూరులో ఆన్లైన్ వ్యాపారం చేస్తున్న వారికి చోటా రాజకీయ నేతలు అండ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు పుంగనూరులో ఉన్న ఆన్లైన్ వ్యాపార కార్యాలయాలపై దాడులు నిర్వహించి కొందరిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. అయితే పోలీసులు సోదా చేస్తున్నారన్న విషయం ఇక్కడి రాజకీయ నాయకులకు తెలియగానే హుటాహుటిన కార్యాలయాలకు పరుగులు తీసి ఇక్కడ మోసాలు ఏమి జరగలేదు అంటూ సైబర్ క్రైమ్ పోలీసులతో కూడా వాగ్వాదానికి దిగిన సంఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా మీడియా ప్రతినిధులకు కూడా డబ్బు ఆశ చూపి విషయం బయటకు పొక్కకుండా ఉండాలని ప్రయత్నాలు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి కార్యాలయాల పైన స్థానిక పోలీసులు ప్రత్యేక నిఘా వేసి ఏపీ కార్యాలయాలకు అనుమతులు ఉన్నాయి, బినామీతో ఎన్ని నిర్వహిస్తున్నారని గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన
పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ... ప్రజల పక్షాన నిలిచి
నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా
పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

రెవెన్యూ అధికారి మరియు సిబ్బంది

టి.వెంకటేష్ – చల మంగలం
కె.సుబ్రమణ్యం చారి – బట్టందొడ్డి
నాగారాజు – కరసనపల్లి
ఎ.కేశవులు – కొల్లత్తూరు
ఎ.శ్రీనివాసులు – అమ్మరాజుపల్లి, బొమ్మరాజుపల్లి
వై.శ్రీనివాసులు – పెద్ద కాప్పాళ్ళి
యం.సరిత – కంపాళ్యం
టి.సుబ్రమణ్యం – పెద్దపంజాణీ
కె.వెంకటరమణ ఆచారి – ముత్తుకూరు
యన్.గంగులమ్మ – నిడిగుంట, చామనేరు
యస్.ఉమాశంకర్ – పెద్దవెలగుటూరు
డి.ఇందుమతి – నాగిరెడ్డిపల్లి
పి.జె.సుధాకర్ – కోగిలేరు
యం.కాంతమ్మ – రాయలపేట
శంకరప్ప – తుర్లపల్లి
డి.మనోహర్ – లింగాపురం
సి.కె.శివకుమార్ శివాడి – శంకర్రాయలపేట
బి.వినోద్ కుమార్ – అప్పినపల్లి

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు
44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు

పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ & సిబ్బంది
పలమనేరు, చిత్తూరు జిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా
తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,
అబిమానుల హృదయపూర్వక శుభాకాంక్షలు

ఉదయ్ కుమార్
టి.డి.పి. మండల యువనేత
వికోట మండలం, చిత్తూరు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన
పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ...
ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

మండల అభివృద్ధి అధికారి మరియు సిబ్బంది
పెద్ద పంజాణీ మండలం, చిత్తూరు జిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక,
విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం
ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు

పి.రెడ్డెమ్మ ఎ.పి.ఓ
ఉపాధిహామీ సిబ్బంది,
పెద్ద పంజాణి మండలం

వెదురు కష్టాలు

- ప్లాస్టిక్ రాకతో తగ్గిన వాడకం
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- పల్లెల్లో తగ్గిన సాగు
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న ఎస్టీలు

వెదురు మానవులకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. ఇళ్ళు కట్టుకొనడానికి, నిచ్చెనలు, బల్లలు, కుర్చీలు, బుట్టలు, తట్టలు, చాటలు వంటి ఉపకరణాలకు విశేషంగా వినియోగిస్తున్నారు. కాగితం తయారీలో గుజ్జును తయారు చేయడానికి వెదురు వాడతారు. కొన్ని అడవి జాతులు వెదురు చిగుళ్ళను ఊరగాయగా పెట్టుకొంటారు. అటవీ తెగలు వెదురు గింజలతో కల్లు, సారాయిని కూడా తయారు చేస్తారు. ఒక రంగు మినహా గోధుమలను పోలి ఉండే వెదురు గింజలను దంచి పైపొట్టు తీసి రొట్టెలను సైతం తయారు చేస్తారు.

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు పట్టణంలో షెడ్యూల్ ట్రైబుకు చెందిన కుటుంబాలు వెదురుతో రకరకాల వస్తువులను తయారు చేసి అమ్మి వచ్చిన ఆదా యంతో కుటుంబపోషణ చేస్తుండేవారు. గత 40 ఏళ్లుగా ఈ కుటుంబాలు వెదురును గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు చేసి పట్టణంలో వివిధ రకాల బుట్టలు, తట్టలు లాంటివి తయారుచేసి అమ్మకాలు చేసి జీవనం సాగిస్తుండేవారు. గతంలో పట్టుపురుగులు పెంపకానికి అవస రమైన తట్టలు, చంద్రింకలు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో వాడేవారు. అయితే కొన్నేళ్లుగా ప్లాస్టిక్‌తో బెడ్ సిస్టం రావడం కొనుగోలు తగ్గిపోయింది. అంతేకాకుండా టమోటా మార్కెట్లకు తడికలు తయారుచేసి సరఫరా చేసేవారు. నోములు పండగ వచ్చింద ంటే చాటలు తయారుచేసి బెంగళూరు లాంటి మహానగరాలకు తీసుకెళ్లి ఒక వారం రోజులకు ఇద్దరు కలిసి వెళితే రూ.40 నుంచి 50వేలు సంపాదించే వాళ్ళని వెదురు వ్యాపారులు చెప్పారు. అయితే అదే గత మూడు రెండు సంవత్సరాల్లో ఆ వ్యాపారం కూడా పూర్తిగా తగ్గిపోయిందని బెంగళూరుకి తీసుకెళ్తే ఎక్కువ అమ్మకాలు లేక రవాణా ఛార్జీలు మనుషులు వెళ్లేందుకు కూలీలు కూడా రావడం లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే వ్యాపారాన్ని కొన్ని సంవత్సరాలుగా చేస్తున్నామని వ్యాపారాలు తగ్గడంతో తమ బతుకు జీవనం కూడా కష్టమవుతుందని చెప్పారు. ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబ్ కులానికి వెదురు వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్న వారిని ఆదుకోవాలని కోరారు.

ఇళ్ళ నిరాణంలో..

ఎ ా ద ్ ం ం ్ ం

పురాణకాలం నుంచీ మానవునికి అత్యంత చేరువగా ఉంటూ ఎన్నో విధాలుగా ఉపయోగం పడుతోంది. దీనిని ఎక్కువగా ఇళ్ళ నిర్మాణాల్లో వినియోగించుకుంటారు. నేటికీ అనేక పల్లెల్లో, పట్టణాలలో వెదురుతో నిర్మించిన ఇళ్ళు మనం చూస్తూనే ఉంటాం. అంతే కాకుండా గృహసామగ్రిగా ఉపయోగించుకునే, నిచ్చెనలు, బల్లలు, బట్టలు ఆరవేసుకునే దండాలు, వీటి నారతో తయారు చేసిన బుట్టలు, చాటలు నిత్యావసరాలనే చెప్పవచ్చు.

అలంకరణ సామగ్రిగా..

ఈరోజుల్లో వెదురుతో చేస్తున్న ఇంటీరియల్ ఆర్ట్ పీసులు అందరి ఇళ్ళలోనూ ఎంతో శోభని చేకూరుస్తున్నాయి. బెడ్ లాంప్‌లు, చేతి బ్యాగులు, అనేక రకాల ఫోటో ఫ్రేములు, పూల సజ్జలు, వాల్ హేంగర్లు మొదలైనవే కాక, పుస్తకాల రేకలు, బట్టల బుట్టలు, వెదురు కుర్చీలు, ఉయ్యాల బల్లలు, ఫెన్సింగులు లాంటివి ఎంతో డిమాండ్ కలిగి ఉన్నాయి. జపనీయులు, చైనీయులు, వెదురుతో చేసిన గృహాలకీ, వస్తువులకీ ఎంతో ప్రాధాన్యతనిస్తారు. వెదురులో అత్యంత విశేషం మరొకటి ఏమిటంటే దీని పుష్పాలు 60 సంవత్సరాలకి ఒక్కమారు పూస్తాయి. అటువంటప్పుడు ఈ పుష్పాల నుంచి వచ్చే విత్తనాలు శాస్త్రజ్ఞులు సేకరించి జాగ్రత్త చేస్తారు. ఇక ఒక్కమాటలో వెదురు ప్రాశస్త్యం చెప్పాలంటే, పుట్టినప్పుడు ఉయ్యాల దగ్గరనుంచి, మరణానంతరం ఏడు కట్ల సవారీగా మనిషి జీవిత కాలం అంతా మనతోనే ఉంటుంది.

మా వ్యాపారం పూర్తిగా పడిపోయింది
- కేశవులు (వెదురు వ్యాపారి)



నేను పుంగనూరు పట్టణంలో 35 సంవత్సరాలుగా వెదురు వ్యాపారం చేస్తున్నాను. మొదటిలో వ్యాపారం బాగా జరిగేది. రానురాను పూర్తిగా వ్యాపారం పడిపోయింది. పట్టుపురుగుకు ఉపయోగపడే తట్టలు, చంద్రికలు, తడికలు నిచ్చన్లు, తట్టలు, బుట్టలు, చాటలు పూర్తిగా ప్లాస్టిక్ మైమయిపోయింది. ఇదే వ్యాపారం నమ్ముకొని ఇన్ని సంవత్సరాలు జీవనం సాగించాం. ఇప్పుడు ఎలా బతకాలని అర్థం కావడం లేదన్నారు. కూలి పనికి వెళ్లి కష్టపడలేక, వేరే పని తెలియక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం వెదురు వ్యాపారంపై జీవనం చేస్తున్న వారిని ఆదుకోవాలి.

సిఎం ఇలాకాలో చిరుద్యోగులపై వేధింపులు

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నేటి వరకు జిల్లాల్లో వివిధ రంగాల కార్మికులను 370 మందని అక్రమంగా తొలగించారు. ఈ తొలగింపులన్నీ రాజకీయ అక్రమ తొలగింపులే. దీనికి చట్టబద్ధత లేదు. స్థానిక గ్రామ పెద్దలు కక్షలతో తొలగిస్తున్నారు. కొత్తవారిని ఈ ఖాళీలలో ఉద్యోగాల్లో నియమించి లక్షల్లో డబ్బులు దండుకోవాలన్నది కొందరు నాయకుల ప్రయత్నం. ఇప్పటికే సంఘమిత్రను తొలగించి కొత్త వారిని పెట్టుకోవాలంటే 5లక్షలు అడుగుతున్నారు. జిల్లాల్లో కార్మికులను బలవంతంగా ఉద్యోగాల నుండి బయటకు గెంటివేస్తున్నారు. జిల్లాలో వివోఎ, ఆర్.పిలు (వెలుగు), మధ్యాహ్న భోజన కార్మికుల (వంటమ్మలు), ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా, అంగన్‌వాడీ, తదితర ప్రభుత్వ రంగాల్లో పని చేసే వేలాది మంది కార్మికులను తొలగించే హక్కు వీరికి ఎవరు ఇచ్చారు? ఏ చట్ట ప్రకారం తొలగిస్తున్నారు? సమాధానం చెప్పాలని సిఐటియు ప్రశ్నిస్తున్నది. జిల్లాలో పీల్డ్ అసిస్టెంట్స్‌ను ఇప్పటికే 70మందిని తొలగించారు. జిల్లాలో 35మంది వంటలమ్మలను తొలగించారు. విఓఎ, ఫీల్డ్ అసిసెంట్లు, ఆశా, అంగన్‌వాడీలతో సహా అక్రమంగా వందలాది మందిని తొలగిస్తున్నారు. మహిళలపై దౌర్జన్యం చేసిన రాజకీయ నాయకుల ఒత్తిడికి భయపడి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కూడా కార్మికులు ముందుకు రావడం లేదు. ఎస్ఆర్ పురం మండలంలో మహిళా గ్రూపులన్ని వివోఏకు మద్దతు ఇచ్చినా మా ప్రభుత్వం మా ఇష్టం అని బెదిరిస్తున్నారు. ఏపిఎంలు కూడా నాయకులు మాటలు వింటున్నారు.

ఉద్యోగులు ఎవరైనా తప్పు చేస్తే మెమోలు ఇవ్వాలి. కార్మికుల నుండి సంజాయిషీ తీసుకోవాలి. దీనిపై అధికారులు సంతృప్తి చెందకపోతే విచారణ చేయాలి. విచారణ చేయకుండా తొలగించడమనేది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. నోటీసు ఇచ్చామని తొలగించినా అది చెల్లదు. విచారణ చేసి నేరం రుజువు అయితే మాత్రమే కార్మికునిపై చర్యలు తీసుకోవచ్చు. మొదటి తప్పుకు హెచ్చరిక మాత్రమే చేయాలి. తీవ్రమైన తప్పులు జరిగాయని రుజువు అయినప్పుడు మాత్రమే ఇంక్రిమెంటు కోత విధిస్తారు. కానీ ఉద్యోగాల నుండి తొలగించరు. కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించడమంటే కార్మికునికి ఉరిశిక్ష వేయడం లాంటిదే. ప్రైవేటు యాజమాన్యాలు మాత్రమే చీటికి మాటికి అక్రమంగా తొలగింపులకు పాల్పడుతుంటాయి. అప్పుడు కూడా కార్మికులు పోరాటం ద్వారా తిరిగి పనిలోకి చేరుతుంటారు. తప్పనిసరి అయితే కోర్టులను కూడా ఆశ్రయిస్తారు. ఇటీవల జరిగిన తొలగింపులన్నీ అక్రమ తొలగింపులే. రాజకీయ కక్షలతో చేపట్టిన అక్రమ చర్యలే. జిల్లాలో తొలగించిన వారందరినీ పనిలో పెట్టుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

తెలుగుదేశం ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ లేనంత మెజార్టీతో ప్రజలు ఎన్నుకున్నారు. ప్రజలు ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నెలకు రూ.3వేలు జీతం వచ్చే వంటలమ్మ మీద ఒంటి కాలితో యుద్ధానికి రావడానికి వీరికి సిగ్గు వేయడంలేదా? కొన్ని చోట్ల ఈ ఉద్యోగుల నుంచి బలవంతంగా రాజీనామా పత్రాలు తీసుకుంటున్నారు. రాజకీయ నాయకులు రాజీనామా పత్రం తయారు చేసి బలవంతంగా సంతకాలు పెట్టించినంత మాత్రన ఆ రాజీనామా చెల్లదు. ఈ రాజీనామా పత్రాలు ఎందుకూ పనికి రావు. టిడిపి నాయకులు కొందరు అధికారం వున్నదని అహంభావంతో తప్పుడు విధానాలు అవలభించడం సరికాదు. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం లాగా ఉద్యోగుల తొలగింపులకు తెలుగుదేశం నాయకులు ఉసికొల్పుతున్నారు. చిన్న ఉద్యోగులయితే ఏమీ చేయలేరని భావించడం సరికాదు. చిన్న ఉద్యోగులు ఒంటరిగా లేరు. రాజకీయ దౌర్జన్యాలు కొద్ది కాలం ఏ పార్టీ అధికారంలో వున్నా చేయగలరు. కానీ శాశ్వతంగా చేయలేరు. అధికారులు కూడా అక్రమ తొలగింపులను అడ్డుకోకుండా మౌనం వహించడం మంచి పద్ధతి కాదు. కార్మికుల నుండి ఫిర్యాదులొచ్చినా చట్టాలను అమలు చేసి తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోకపోవడానికి అధికారులు కూడా బాధ్యత వహించాలి. గత ప్రభుత్వ కాలంలో ఆ పార్టీ నాయకులు చెప్పారని తప్పుడు పనులు చేసిన అధికారులు నేడు నాలుక కరుచుకుంటున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష సాధింపు చర్యలు వుండవని పదేపదే ప్రకటించారు. గత ప్రభుత్వంలా కక్ష సాధింపులు, దౌర్జన్యాలు ఉండవని అసెంబ్లీ సాక్షిగా కూడా తెలిపారు. జిల్లా కలెక్టర్లతో సహా అధికారులు కార్మికులను తొలగించవద్దని కింది అధికారులకు ఆదేశాలు పంపుతున్నారు. అయినా అక్రమంగా తొలగించిన వారిని తిరిగి ఎక్కడా తీసుకోవడం లేదు. ఎమ్మెల్యేలు, మంత్రుల అండ లేకుండా స్థానిక నాయకులు దౌర్జన్యంగా కార్మికులను తొలగించగలరా? పెత్తందారుల వాదనలు అడ్డగోలుగా వున్నాయి.

"మా పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇప్పటిదాకా మీరు తిన్నారు. ఇప్పటిదాక మీరు ఉద్యోగాలు చేశారు. ఇప్పుడు మా వాళ్ళు ఉద్యోగాలు చేస్తారు" వంటి వాదనలు చేసే నాయకులకు రాజకీయ పదవులకు, ఉద్యోగాలకు తేడా కూడా తెలియదా? పైన పేర్కొన్న రంగాల్లో పని చేసే కార్మికులందరికీ సర్వీసు కండిషన్లు వున్నాయి. పని గంటలు, పని విధి విధానాలున్నాయి. వీరందరికి ప్రభుత్వం జీతం చెల్లిస్తున్నది. వీరికి నియామకపు పత్రాలున్నాయి. గత వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అక్రమ తొలగింపులకు పాల్పడ్డారు. దీనిపై సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు చేసిన సందర్భంగా ఇదే తెలుగుదేశం నాయకులు వచ్చి మద్దతు ప్రకటించి గొప్ప ఉపన్యాసాలు చేశారు. మరి వీరు అధికారంలోకి వచ్చిన వెంటనే రెట్టింపు స్థాయిలో వేధింపులు చేస్తున్నారు. ఏరు దాటే వరకు మల్లన్న – ఏరు దాటిన తరువాత బోడి మల్లన్న అన్న చందంగా టిడిపి వారు వ్యవహరిస్తున్నారు. ఇది ఎన్ని రోజులు సాగదు. చిన్న చిన్న వారు అందరూ ఐక్యమై పోరాడితే గత ప్రభుత్వం ఏమైంది తెలుసు కదా. ఆ పరిస్థితి తెచ్చుకోక ముందే ప్రభుత్వం మేల్కొని వేధింపులు మానుకుని ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.లేని పక్షంలో పోరాటం ఉధృతం అవుతుందని హెచ్చరిస్తూ....

.....వ్యాసకర్త
వాడ గంగరాజు
- స్కీం వర్కర్ల యూనియన్ గౌరవాధ్యక్షులు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

- ముందుకెళ్తున్న మానవ హక్కుల సంస్థ

ప్రజాశక్తి-గంగవరం: పలమనేరు నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాల నుండి పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు హక్కులు, ప్రజా సమస్యల పోరాటమే ధ్యేయంగా జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ముందుకెళుతున్నది. సమస్యల పరిష్కారంలో భాగంగా మానవ హక్కులు సంస్థ ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ఎటువంటి పారితోషకాలు ఆశించకుండా నిస్వార్థంతో ప్రజలు మన్ననలు పొందుతున్నది. ఇప్పటివరకు సంస్థ ఆధ్వర్యంలో 250 సమస్యలు పరిష్కరించినట్లు, 25మంది భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి తద్వారా వారి కుటుంబాలను చక్కదిద్దామని జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం తెలిపారు. దేశం నలుమూలల ఏ ప్రాంతంలో ఎవరికి అన్యాయం జరిగినా ఖండిస్తూ, నిరసనల ద్వారా బాధితులకు సంఘీభావం తెలపడం జరుగుతున్నది. అనేక గ్రామాల్లో మానవ హక్కులపై సదస్సులు, చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ సేవా కార్యక్రమాలు ద్వారా 120 మంది వికలాంగులకు, 60 మంది వృద్ధులకు దాతల ద్వారా వస్త్ర దానాలు కూడా చేయడం జరిగింది. పలమనేరు నియోజకవర్గంలో జాతీయ మానవ హక్కుల సంస్థ ద్వారా స్వచ్ఛందంగా, నిస్వార్థంతో పనిచేయడానికి సుమారు 100మంది పురుషులు, మహిళలు ముందుకు రావడం గొప్ప విశేషం. ఇప్పటి వరకు సమస్యలపై పోరాటం, పరిష్కారంచడంలో వ్యక్తి నిర్ణయాలు లేకుండా సమిష్టి నిర్ణయాలు సమిష్టి కృషితో ముందుకు వెళ్లడం గొప్ప విశేషం. ఏదైనా బాధితుల నుండి ఫిర్యాదులు అందితే వెంటనే సెంటర్ కమిటీ చర్చించి నిర్ణయాలు చేసుకున్న తర్వాత ఆ సమస్యపై ఎంతమంది వెళ్లాలి కమిటీ నిర్ణయం చేసిన సభ్యులు క్షేత్రస్థాయిలో వెళ్లి ఇరు వర్గాల అభిప్రాయాలను సేకరించిన అనంతరం ఏ వైపు న్యాయం ఉన్నదో ఆ బాధితులకు న్యాయం జరగడానికి ప్రయత్నించడం జరుగుతున్నది. జాతీయ మానవ హక్కుల సంస్థ ఇప్పటివరకు ఏ కులానికో, ఏ మతానికి, ఏ వర్గానికో, ఏ వ్యక్తికో, ఏ రాజకీయ పార్టీకో కొమ్ము కాయకుండా, న్యాయాన్ని బ్రతికించడానికి ముందుకు అడుగులు వేయడం జరగుతోంది. చిత్తూరు జిల్లా జాతీయ మానవ హక్కుల సంస్థ ద్వారా అన్ని మండలాలను కలుపుకొని 50 మందితో జిల్లా కమిటీని వేయడం జరిగింది. పలమనేరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 500 మంది సభ్యులు, నాలుగు మండల కమిటీలు, ప్రజా సమస్యలపై పనిచేయడం జరుగుతున్నది. పోరాటాంలో ప్రధానంగా పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లి దళితులు భూమి విషయంలో ఒక సంవత్సరం పాటు భూస్వామి, రాజకీయ నాయకుడుతో పోరాటం చేసి ఎన్నో నిర్బంధాలకు తట్టుకొని ఆఖరకు బాధితులకు ఒక ఎకరా భూమి సాధించడం జరిగింది. గంగవరం మండలం తమ్మిరెడ్డి పల్లి, గ్రామానికి ఒక ఎస్సీ సామాజిక వర్గానికి, ఒక బీసీ సామాజిక వర్గానికి రెండు శ్మశానాలు సాధించడం జరిగింది. అదేవిధంగా అనేకమంది రైతులకు సంబంధించిన వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్లు కొన్ని పోరాటాలతో, మరికొన్ని చర్చల ద్వారా సాధించడం జరిగింది. మరి కొంతమంది ఉద్యోగస్తులు సమస్యలపై

పోరాడి సాధించడం, సమస్యలు, దారి సమస్యలు, రోడ్డు, మంచినీటి సమస్య, ఇళ్ల స్థలాలు, కుల వివక్ష, అంటరానితనం, వికలాంగు సమస్యలు, అనేక రంగాల్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూనే ఉన్నారు. జాతీయ మానవ హక్కుల ఆధ్వర్యంలో ఇప్పటివరకు బిల్డింగ్ కార్మికులు, పాలు ఉత్పత్తిదారుల సంఘం, రైతు సంఘం, ఉపాధి కూలీలు, మహిళా సంఘం, విద్యార్థి, యువజన సంఘం, డప్పు కళాకారులు, రైతు కూలీలు, ఇలా అనేక కార్మిక సంఘాలు ఏర్పాటుచేసి వారిద్వారా సమస్యను గుర్తించి పనిచేయడం జరుగుతున్నది. ఏ సమస్య సంస్థ దృష్టికి వచ్చిన సమస్య కోణంలోనే ఆలోచిస్తాం తప్ప అందులో వ్యక్తి, స్నేహితుడు, బంధువులు, రికమండేషన్లు, అటువంటివేవి మనసులో పెట్టుకోకుండా నడుచుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో పలమనేరు నియోజకవర్గం 40మందితో కమిటి ఎంపిక చేయడం జరిగింది. ఆ కమిటీకి నిర్దేశం చేయడానికి 20 మందితో సెంటర్ కమిటీ ఎంపిక చేయడంతో పాటు భవిష్యత్తులో ప్రజా సమస్యలపై, ప్రజల హక్కులపై నిరంతర పోరాటం చేస్తామని తెలియజేస్తున్నాం. సంస్థ ద్వారా చేసే పోరాటాలకు మేము సైతం అంటూ న్యాయ అడ్వైజర్లుగా ఆరుమంది న్యాయకోవిదులు స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగింది. భవిష్యత్తులో మరికొన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలకి సిద్ధమై ప్రజలతో కలిసి పనిచేస్తామని వారు అంటున్నారు.

ఐరాల కృష్ణవేణికి డాక్టరేట్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని జయకుమార్ భార్య ఐరాల కృష్ణవేణి ఎంఏ, డిటి, ఇఎల్ఎల్బి వరకు చదువుకున్నారు. ఈమె 1988 సంవత్సరంలో ఎంపిపి పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా పనిచేస్తూ ఉన్నారు. 1995లో హెచ్ఎంగా రాజీనామా చేసి మండల అధ్యక్షురాలు పదవికి పోటీ చేసి నాగిరెడ్డిపల్లి మేళప్ప భార్య కష్ణమ్మపై 450ఓట్ల ఆధిక్యంతో గెలుపొందింది. 1995 నుండి మండల అధ్యక్షురాలుగా 2000 సంవత్సరం మార్చినెల వరకు కొనసాగారు. 2005 సోషల్‌వెల్ఫేర్ బోర్డ్‌మెంబర్‌గా సెలెక్ట్ అయింది. అలాగే కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ కార్యదర్శిగా, 2006 రాష్ట్ర పంచాయతీరాజ్ జాయింట్ కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు. అలాగే 2012 నుండి కష్ణవేణి గ్రామీణ వితరక్ ప్రోపరేటర్‌గా, 2001లో సాయివిద్యానికేతన్ నిర్వహరాలుగా 2018 వరకు కొనసాగారు. 2018 ఇండియన్ గ్యాస్ డీలర్‌గా కొనసాగుతూ మండల ప్రజలకు ఇంటి వద్దకే నూతన గ్యాస్ అందించారు. ఈనేపథ్యంలో 2022 మే 6వ తేదీన తిరుపతిలోని ఎస్వీ యూనివర్శి నుంచి డాక్టరేట్, సర్టియావర్డ్ అచివర్స్ అవార్డును అందుకున్నారు. అలాగే జులై 15న భారత్ కీర్తి పురస్కారం అందుకున్నారు.

మహనీయుడు మోటూరు

సంపాదకునిగా, రాజకీయ నేతగా మంచి గుర్తింపు

ప్రజాశక్తి-విశాఖపట్నం

ఓ దినపత్రిక అభివృద్ధిలో సంపాదకుని పాత్ర అత్యంత కీలకం. ఓ రకంగా చెప్పాలంటే పత్రిక నడవడికలో ఆయనే కెప్టెన్. ఇంతటి బాధ్యతను గొప్పగా నిర్వర్తించేవారు కొందరే ఉంటారు. అలాంటి వారిలో మోటూరు హనుమంతరావు ఒకరు. ఇతర పాత్రికేయుల మాదిరిగా కాక, అసాధారణమైన రాజకీయ సంపాదకునిగా కీర్తి ప్రతిష్టలను సంపాదించుకున్న వ్యక్తి మోటూరు హను మంతరావు. అను కోకుండా.. ఆశించకుండా పత్రికా రంగంలోకి ఆయన ప్రవేశించాల్సి వచ్చింది. గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ నిర్మాతల్లో ఒకరిగానూ, రాష్ట్ర కమిటీ నాయకుల్లో ఒకరిగానూ ఉన్న హనుమంతరావు 1952 జనరల్ ఎన్నికల్లో మంత్రి కల్లూరి చంద్రమౌళిని ఓడించి మద్రాసు శాసనసభకు ఎన్నికయ్యారు. అప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా ఉన్న చండ్ర రాజేశ్వరరావు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఎన్నికై ఢిల్లీలో ఉండాల్సి రావడంతో ఆయన స్థానంలో విశాలాంధ్ర పత్రికా సంపాదకునిగా ఉన్న సీనియర్ నాయకులు మద్దుకూరి చంద్రశేఖరరావును రాష్ట్ర మహాసభ రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా నియమించడంతో పత్రికా సంపాదక బాధ్యతలను అవసరం రీత్యా కమ్యూనిస్టు పార్టీ హనుమంతరావును నియమించాల్సి వచ్చింది. ఆ విధంగా విశాలాంధ్ర పత్రికకు హనుమంతరావు ఎనిమిదేండ్లు సంపాదకునిగా ఉన్నారు.

మోటూరు హనుమంతరావు

కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలి మార్క్సిస్టు పార్టీ వేరుగా ఏర్పాటైన తర్వాత మార్క్సిస్టు పార్టీ తరుపున వెలువడిన ప్రజాశక్తి పత్రికకు ఆయన పరోక్షంగాను, ప్రత్యక్షంగాను సంపాదకత్వ బాధ్యతలను చేపట్టారు. పార్టీలో తనకున్న రాష్ట్ర కమిటీ బాధ్యతలతో ముందుకొచ్చే అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండేవారు. మరో వైపు 12 సంవత్సరాలకుపైగా రాష్ట్ర శాసనమండలి, రాజ్యసభ సభ్యునిగా పార్లమెంటరీ వ్యవహారాలలో నిమగ్న మౌతూనే సంపాదకత్వ బాధ్యతలను నిర్వహించడం ఒక బహుముఖ ప్రజ్ఞా శాలికి మాత్రమే సాధ్యం.

రాష్ట్రంలో మార్క్సిస్టు పార్టీకి నాయకత్వం వహిస్తూనే మరో వైపున పార్లమెంటులో తన విద్యుక్త ధర్మాన్ని నిర్వహించుతూనే పార్టీలోను, బయటా, రాజకీయ, సామాజిక రంగాల్లో పొడచూపే పెడధోరణులను ఎండ గట్టేవారు. వీలైనప్పుడల్లా సంపాద కీయాలు, తీరుతెన్నులు, విమర్శలు, వ్యాఖ్యలు, కంచుకాగడా, పలుకులు, ములుకులు, చెడు-మేలు వంటి శీర్షికల ద్వారా ఆయన చేసిన రచనలు అత్యంత పదునుగాను, వ్యంగ్యంగాను సాగి పాఠకులను ఎంతగానో ఆకట్టు కున్నాయి.

రహస్య జీవితం, జైలు జీవితాన్ని అనుభవిస్తున్న కాలంలో సైతం అప్పుడప్పుడు ఆయన రచనలు పత్రికకు అందుతూనే ఉండేవి. అదే కాలంలో ఆయన వివిధ సమస్యలపై 30కిపైగా గ్రంథాలను రచించారు. ఇలా బహుముఖ కర్తవ్యాలను నిర్వహించ గలగడం అసాధారణ విషయం. మన దేశంలో పత్రికా సంపాదకులుగా ఉన్నవారెవరూ ఆయనలాగా నిత్య క్రియాశీల రాజకీయాల్లో పాల్గొన్న వారు లేరంటే అతిశయోక్తి కాదు. అందుకే ఆయన సవ్యసాచి అన్న బిరుదును సంపాదించుకున్నారు. ఆ కారణంగానే ఆయన 'అసాధారణమైన రాజకీయ సంపాదకుడు'గా కీర్తి ప్రతిష్టలను పొందగలిగారు.

పట్టు వీడని.. పట్టు రైతులు

విధిలేని పరిస్థితుల్లో మల్బరీ వైపు..
గిట్టుబాటు ధర లేక తగ్గిన సాగు
ప్రభుత్వం నుంచి అందని సాయం

ప్రజాశక్తి- గంగవరం

మండలంలో ఎక్కువ శాతం రైతులు పట్టు పురుగుల పెంపకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.. ఇతర పంటలతో పోల్చితే గిట్టుబాటు ధర లేకపోవడమే కారణం.. దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో ఎక్కువగా చెరకు పంటపై ఆధారపడి జీవించేవారు. చెరకు నుంచి బెల్లం తయారీ చేసి వ్యాపారం చేసుకునేవారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా చెరకు పంట సాగుకు ఖర్చు ఎక్కువ కావడం, అప్పుడప్పుడు అడవి నుంచి ఏనుగుల దాడుల కారణంగా రైతులు చెరకు పంట సాగుకు దూరమై కొంత కాలంగా టమోటా, బీర, నేల చిక్కుడు, కీరా వంటి పంటలు పండిస్తున్నారు. వీటికీ గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో పట్టు పరిశ్రమ వైపు మొగ్గుచూపి దీనిపైనే ఆధారపడుతున్నారు..

శివాడీ గ్రామానికి చెందిన రైతు వి.సుబ్రహ్మణ్యం పట్టుపురుగుల పెంపకం గురించి ప్రజాశక్తితో మాట్లాడారు. మా కుటుంబం మూడు తరాలుగా మల్బరీ తోటను రెండు ఎకరాల్లో సాగు చేస్తు అధిక దిగుబడిని సాధిస్తున్నాము.. గతంలో పట్టు పురుగులు పెంచుకోవడానికి షెడ్డు, పరికరాలు, యాంత్రికరణలు, సోలార్లు బదనికలు ప్రభుత్వం అందించే వారు. ప్రస్తుతం అలాంటివి ఏమీ కల్పించడం లేదు.. నూతన పద్ధతులు, విధానలతో పచ్చిరొట్టె ఎరువులు, సేంద్రియ ఎరువులు కొత్త మల్బరీ వంగడాలు, నేటి సాంకేతిక పద్ధతులతో మల్బరీ సాగు చేపడుతున్నాం. నేను పుట్టుకతో మరుగుజ్జునైనా నా కుటుంబంతో కలిసి సంవత్సరంలో నాలుగు పంటల వరకు పండించి పలమనేరు, కర్ణాటక రాష్ట్రంలోని శ్రీనివాసపురం, చింతామణి మార్కెట్లలో అమ్ముతుంటాము. ప్రస్తుతం పట్టుగూళ్ల రేట్లు రూ.350 నుంచి 400ల వరకూ ఉన్నాయి. పంటకు లక్ష రూపాయలు దాకా ఆదాయం వస్తుంది. ఎకరం పట్టు సాగు నుండి రూ.1,80,000 నుండి రెండు లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. ప్రస్తుత పరిస్థితులలో నిరుద్యోగ సమస్య ఎక్కువ కావడంతో మా పిల్లలను కూడా ఈ పట్టు పరిశ్రమలో ఆదాయాన్ని గుర్తించి దీనిపైనే మెగ్గుచూపి జీవనం సాగిస్తున్నాము. గతంలో కంటే ఇప్పుడు పంట మేపడం సులభతరంగా ఉంది. పట్టు గూళ్ల సమయానికి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో నేత్రికులతో గుళ్లను తయారుచేసి అమ్ముకుంటున్నాము. ప్రభుత్వం పట్టు రైతులకు గతంలో లాగా ఇప్పుడు కూడా సహాయ సహకారాలు అందిస్తే మేము ఆర్థికంగా ఎదగడానికి వీలవుతుంది.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజ పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల హృదయపూర్వక శుభాకాంక్షలు
సి. రామచంద్ర నాయుడు
ఎ.యం.సి. మాజీ చైర్మన్
వికోట మండలం, చిత్తూరు
యస్.కె.ఇక్బాల్
టి.డి.పి. సీనియర్ నాయకులు
వికోట మండలం, చిత్తూరు

ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
మహిళా సమాఖ్య గ్రూపు సభ్యులు, సంఘ మిత్రులు, మరియు వెలుగు సిబ్బంది, శ్రమ జీవుల పత్రిక కార్మిక,కర్షక ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలచి నేడు 44 వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక పాఠకులకు మరియు సిబ్బందికి విలేకరులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మండల మహిళా సమాఖ్య సంఘ మిత్రల యూనియన్,
బైరెడ్డిపల్లి మండలం

ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్పొరేట్ విద్యలో మేటి.. ఫలితాలలో ఘనాపాటి...
నారాయణ విద్యాసంస్థలు
వి.కోట మండలంలో కార్పొరేట్ విద్యతో సామాన్య విద్యార్థులకు సైతం అందుబాటులో విద్యనందిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఏకైక సంస్థ
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రజలలో చైతన్యాన్ని నింపుతున్న ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవ సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి మరియు పాఠకులకు
ఇవే మా హార్థిక శుభాకాంక్షలు

యాజమాన్యం సౌజన్యంతో...
ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం - వి.కోట

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ... ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
డా॥ సి.హెచ్. మోహన్ రావు
సామాజికవేత్త,
వికోట మండలం, చిత్తూరు జిల్లా

C.V.RAJA REDDY
MEMORIAL JUNIOR & DEGREE COLLEGE
C.V.RAJA REDDY GARU
FOUNDER
V.KOTA -517424, CHITTOOR DIST.,A.P.
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
1993-94 సంవత్సరం నుండి వి.కోట మండలంలో అత్యున్నత ప్రమాణాలతో ఉన్నత విద్యను అందిస్తూ ఎంతో మంది ఉన్నతికి దోహదపడి వి.కోట ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఏకైక విద్యాసంస్థ మా సి.వి.ఆర్.యం. డిగ్రీ కళాశాల.
నిజాలను నిర్భయంగా రాస్తూ.. సమాజ చైతన్యమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలుగు దినపత్రిక "ప్రజాశక్తి" 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Courses Offered
B.Sc. (Computer Science)
B.Sc (Zoology)
B.Com (Computer Applications)
Inter: MPC, BiPC, MEC, CEC, (E/T Medium)
A.GOVINDA RAJULU @ GOPI REDDY
M.Com., M.B.A.
Correspondent
M.YUGANDHAR REDDY
M.Com., B.Ed.,
Principal

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
RWS
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో...
ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు
44 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
విలేకరులకు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
పుంగనూరు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
AMC
ఆకాశంలో తొలి తెలుగు అక్షరాన్ని సంధించి,
అవినీతిపరుల గుండెల్లో నిద్రించి,
సమాజ చైతన్యమే ధ్యేయంగా
ముందుకు సాగుతున్న తెలుగు దినపత్రిక
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
పుంగనూరు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో
ప్రజాపక్షపాతిగా వుంటూ ప్రజల హృదయంలో
చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని విలేకరులకు, సిబ్బందికి 44 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఉపాధి హామి సిబ్బంది
పుంగనూరు

భాషాభిమానం నిండిన 'కళామందిరం'

ప్రజాశక్తి - గంగవరం

ఉపాధ్యాయ దంపతులు నాయుడు, తమ సొంత స్థలంలో సొంత నిధులతో నిర్మించుకున్న కళామందిరంలో నిర్విరామంగా కార్యక్రమాలు జరుపుతూ పలువురి మన్ననలు అందుకుంటున్నారు. కళామందిరం ప్రారంభించిన సంవత్సర కాలంలో సుమారు 100 కార్యక్రమాలు నిర్వహించి తమ భాషాభిమానాన్ని చాటుకున్నారు. సంవత్సర కాలంలో వేలాదిమంది పిల్లలు ఈ కళామందిరంలో బహుమతులు అందుకున్నారు. వందలాది మంది భాషాభిమానులు, కవులు, రచయితలు ఈ కళామందిరంలో సత్కారం అందుకున్నారు. చాలా మంది ప్రముఖులు కళామందిరాన్ని సందర్శించి అభినందనలు తెలియజేసారు. ఈ నెల 27వ తేదీన తెలుగు భాషా దినోత్సవాన్ని ముందుగానే నిర్వహిస్తున్నారు. వందకు పైగా పద్యాలు చెప్పగలిగే 100మంది పిల్లలకు బహుమతులు అందించబోతున్నారు. భాషాభిమానులకు సత్కారాలు చేయనున్నారు. ఇన్ని కార్యక్రమాలు నిర్వహించినా ఎవరి దగ్గర చేయి చాచకుండా తమ సొంత నిధులతోనే కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. అటువంటి కళామందిరాన్ని సొంత స్థలంలో, సొంత నిధులతో నిర్మించిన తులసినాధం నాయుడు పుష్ప దంపతులకు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అభినందనలు తెలియజేద్దాం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
గోడౌన్ డి.టి
శ్రమజీవుల, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన
పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ...
ప్రజల పక్షాన నిలిచి నేడు 44 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
పుంగనూరు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
SEB
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే
ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
పుంగనూరు, చిత్తూరు జిల్లా.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల
ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే
పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో
ప్రజల పక్షంగా ఉంటూ నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి
హృదయపూర్వక శుభాకాంక్షలు.
మహిళా సమాఖ్యలు మరియు సిబ్బంది
పుంగనూరు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన
అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో
ప్రజల పక్షంగా ఉంటూ నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
Sub Register
ప్రజాశక్తి అభిమాని
పుంగనూరు

సేవకు అంకితం రాధాకృష్ణ జీవితం

తమిళనాడు ప్రభుత్వం నుండి డాక్టరేట్ స్వీకరిస్తున్న రాధాకృష్ణ

- సంపదంతా ప్రజాసేవకే.. - సేవలను గుర్తించిన తమిళనాడు ప్రభుత్వం - డాక్టరేట్ పట్టా ప్రదానం

ప్రజాశక్తి -గంగవరం: మండలంలోని గుంతకల్లు పంచాయతీ గుండిగల్లు గ్రామానికి చెందిన రాధాకృష్ణ మాజీ ఎంపీటీసీ.. తన సంపాదనలో కేవలం తన కుటుంబ పోషణకు కావలసినంత డబ్బు మాత్రమే ఉంచుకొని మిగతా సంపాదనంతా సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తూ సేవకు అంకితమయ్యారు. అనేక మంది విద్యార్థులకు, గ్రామస్తులకు సహాయం చేయడం తన సేవగా భావించారు. ఈ సందర్భంగా 'ప్రజాశక్తి' రాధాకృష్ణని పలకరించగా తాను తన కుటుంబం చిన్నప్పటి నుండి కష్టాలు అనుభవించామన్నారు. తన తల్లిదండ్రులు చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించి అది కష్టతరం కావడంతో కూలి పనులు చేసుకొని బతుకు బండి నడిపే వారమని ఉమ్మడి కుటుంబం చాలీచాలని బతుకులతో విధిలేని పరిస్థితిలో చిన్న వయసులోని పెళ్లి చేసుకొని కర్ణాటక బంగారుపేటకు బతుకుతెరువు కోసం వలస వెళ్లాడు. పూల వ్యాపారం చేసుకుంటూ ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన భార్య పిల్లలతో పాటు ఆస్పత్రుల పాలై ఐదు నెలల పాటు ఆస్పత్రిలో ప్రాణంతో పోరాడి కొత్త జీవితాన్ని మొదలుపెట్టి అంచలంచెలుగా ఎదిగి చిన్ననాటి జ్ఞాపకాలను మరవకుండా సమాజానికి తన వంతు ఏదో ఒకటి చేయాలని దృఢ సంకల్పంతో అప్పటి నుండి తన సొంత గ్రామాన్ని మరవకుండా గ్రామంలో చిన్నచిన్న కార్యక్రమాలు చేపడుతూ కష్టాలలో ఉన్న వారికి తన వంతు సహాయం చేస్తూ మొదట గ్రామ దేవత అయిన ఆర్యంబ దేవాలయాన్ని తన సొంత నిధులు నిర్మించి, రామాలయంలో ప్రతి సంవత్సరం కల్యాణోత్సవలు జరిపించి ఆ తరువాత శ్రీ అభయాంజనేయ దేవాలయం నిర్మించి ప్రతి పౌర్ణమికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఉచిత వివాహాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. దీంతో పాటు స్థానిక పాఠశాలల్లో ప్రతి సంవత్సరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు విద్యాసామగ్రి అందజేస్తూ ఉంటానని, గుండిగల్ గ్రామంలో టిడిపిలో ఎంపీటీసీగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది రాజకీయంగా కూడా ప్రజలకు అందుబాటులో ఉండి తన వంతు గ్రామం అభివృద్ధి కోసం కష్టపడ్డానని తెలిపారు. తన స్వగ్రామం లోనే కాక కర్ణాటక, తమిళ నాడు రాష్ట్రాలలో అనేక సేవా కార్యక్రమాలు చేపట డం గుర్తించిన రాధాకృష్ణకు తమిళనాడు ప్రభుత్వం డాక్టరేట్ ప్రదానం చేసి నందు కు గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. ఇప్పటికీ తాను తన భార్య పుట్టిన రోజులకు, పండుగ లకు

తన భార్యతో రాధాకృష్ణ

సొంత డబ్బులతో అన్నదానం చేస్తున్న రాధాకృష్ణ

ఇలాంటి సేవా కార్యక్ర మాలలో పాల్గొంటూ తనవంతు తను జీవితాం తం ఇలాగే ప్రజాసేవక అంకిత మవుతానని ఆయన అన్నారు. రాధాకృష్ణను అనేకసార్లు తన గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి సత్కరించిన సందర్భాలు చాలా ఉన్నాయని, గ్రామంలో యువకులు కూడా తనకు తోడ్పడడంతో మరిన్ని కార్యక్రమాలు భవిష్యత్తులో చేస్తానని పేర్కొన్నారు.

ప్రముఖ పర్యాటక కేంద్రం కృష్ణమ్మ కొండ

ప్రజాశక్తి-వి.కోట: మండల పరిధిలోని పాముగానిపల్లె సమీపంలో ప్రకృతి సహజసిద్ధంగా ఏర్పడిన కొండపై అనంతకాలంగా భక్తుల కోర్కెలు తీర్చే కొండపైన దేవుడు శ్రీ వేణుగోపాలస్వామి కొలువైన ప్రాంతమే కష్ణమ్మ కొండ. గతంలో ఈ ప్రాంతానికి చెందిన కష్ణమ్మ అనే మహా భక్తురాలు తన ఆస్తిని సంపదను మొత్తం ఖర్చు చేసి కొండపై శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ నిర్మాణం చేపట్టడంతో ఆమె పేరు పైనే కష్ణమ్మ కొండగా అలరారుతోంది. కొండ బండలపై ఎటువంటి పునాదులు లేకనే ఆలయాన్ని నిర్మించడం ఆశ్చర్యానికి అప్పటి సాంకేతిక పరిజ్ఞానానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ ఆలయంలోని ప్రతి శిల్పం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. వికోట పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా అలరారుతోంది. సామాన్య భక్తులకు అందుబాటులో ఓ కొలను

ఈ కొండపై ఉండగా కొండకు పడమర భాగంలో సహజ సిద్ధంగా ఏర్పడిన దేవదొన నుండి నీటిని తీసుకొచ్చి వ్రతో విరాతులు స్వామివారి సేవలో వినియోగిస్తుంటారు. జనవరి ఫస్ట్, కృష్ణాష్టమి, దీపావళి, శ్రావణమాసంలో సమీప గ్రామస్తుల తో పాటు మండల పరిధిలోని ప్రజలు, కుప్పం ప్రాంతం నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. ఎంతో ప్రాశస్త్యం కలిగిన క్షేత్రం ఒకానొక దశలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల తవ్వకాలతో శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి నెలకొంది. స్థల మహత్యం స్వామి వారి కృప, కొంతమంది నడుంబిగించడంతో దాతల సహకారంతో ఆలయం పూర్వ వైభవానికి శోభయమానంగా రూపుదిద్దుకుంది.

మహిళా సర్పంచిగా ఆదరించారు..

- పంచాయతీని అభివృద్ధి చేస్తున్నా
- ప్రజలకు అందుబాటులో ఉంటా: సర్పంచ్ చంద్రమ్మ

ప్రజాశక్తి -గంగవరం: 'గంగవరం పంచాయతీ ప్రజలు మహిళా సర్పంచిగా నన్ను ఆదరించి గెలిపించడంతో పంచాయతీ ప్రజలకు నేనెప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నా..' అని సర్పంచ్ చంద్రమ్మ తెలిపారు. తన కుమారుడు రెడ్డి ప్రసాద్ తనకు తోడుగా అందిస్తున్న సహకారంతో ఇప్పటి వరకు గంగవరం గ్రామ పంచాయతీని 16 గ్రామాల్లోనూ సిసి రోడ్స్, సిసి డ్రైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

డ్రైనేజ్ పనులు పర్యవేక్షిస్తున్న రెడ్డి ప్రసాద్

గంగవరం గ్రామంలో సిసి రోడ్లు 160 మీటర్లు రూ.6 లక్షల రూపాయలతో, సిసి డ్రైన్స్ 280 మీటర్లు రూ.6 లక్షలా 30 వేలతో, వి రామాపురంలో సిసి డ్రెయిన్స్ 100 మీటర్లు రూ.2.50 లక్షలతో, మరేడుపల్లి సీసీ రోడ్లు 110 మీటర్లు మేర రూ.5.50 లక్షల అంచనాతో పూర్తి చేశామని తెలిపారు. మరేడుపల్లె పశలమంద వద్ద తాగునీటి బోరును కొత్తగా రూ.1.50 లక్షలతో, రెంట కుంట్ల పాతూరు గ్రామంలో సీసీ డ్రెయిన్స్ 130 మీటర్లు మేర రూ.2.9 లక్షలు అంచనాతో డ్రైవర్స్ కాలనీలో 300 మీటర్లు మేర సీసీ రోడ్లు రూ.12 లక్షల రూపాయలతో , వీధి కాలువలు 250 మీటర్లు మేర రూ.6 లక్షలు, చిన్నూరు గ్రామంలో 120 మీటర్లు రూ.5 లక్షలు అంచనాతో, నడింపల్లి గ్రామంలో వీధి కాలువలు 155 మీటర్లు రూ.4.5 లక్షలు మేర, మర్ణయనపల్లి లో సిసి రోడ్డు160 మీటర్లు మేర రూ.5.2 లక్షలు మేర వీధి కాలువలు 80 మీటర్లు రూ.2.40 లక్షలు అంచనాతో పూర్తి చేశామని పేర్కొన్నారు. నల్లగుట్ల పల్లిలో సిసి రోడ్డు 140 మీటర్లు మేర రూ.4.6 లక్షలు, సీసీ కాలువలు 180 మీటర్లు మేర రూ.4.5 లక్షలు, శ్రీలంక కాలనీలో 90 మీటర్లు రోడ్డు రూ .3.8 లక్షలతో, సాయినగర్ ద్వారకామాయి వీధిలో సీసీ కాలువలు 160 మీటర్లు మేర రూ.4 లక్షల అంచనాతో పనులు పూర్తి చేశామని తెలిపారు. నా పదవి ఉన్నంతవరకు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యనూ పరిష్కరిస్తానని తన వంతు కృషి చేస్తానని తెలిపారు. స్థానిక అధికారులు నాయకులు సహాయ సహకారాలతో ఒక మహిళ సర్పంచిగా ముందుకు వెళుతున్నానని తెలిపారు.

గంగవరం సర్పంచ్ చంద్రమ్మ

పూర్తయిన డ్రైనేజీ

గంగవరం సర్పంచ్ కుమారుడు రెడ్డిప్రసాద్

పూర్తయిన సిసి రోడ్డు

సిరులు కురిపించే 'డ్రాగన్ ఫ్రూట్'

ఆధునిక ఆదర్శ రైతు సిహెచ్ మోహన్ రావ్

ప్రజాశక్తి- వి కోట

ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ పెట్టుబడితో అధిక లాభదాయక పంటలు పండించేందుకు రైతులు మొగ్గు చూపుతున్న తరుణంలో వినూత్న రీతిలో ఆధునిక పద్ధతులను అనుసరించి 'డ్రాగన్ ఫ్రూట్' సాగు తో లాభాలను ఆర్జిస్తున్నారు ఆదర్శ రైతు సిహెచ్ మోహన్ రావ్. వీ.కోట మండలానికి చెందిన సిహెచ్ మోహన్ రావ్ తిరుపతిలో వెటర్నరీ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ ఆపై పీహెచ్‌డి చేశారు. ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం వైపు వెళ్లకుండా పదిమందికి తానే ఉపాధి కల్పించాలని లక్ష్యంతో హెరిటేజ్ పాల డైరీలో చేస్తున్న ఉద్యోగాన్ని విడిచి సొంతంగా కోళ్ల ఫారాలు, ఆపై పాలడెయిరీ, గ్యాస్ ఏజెన్సీ, హేచరీ, రియల్ ఎస్టేట్ రంగం తో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టి పదిమందికి ఉపాధిని కల్పిస్తున్నారు. ఎంత చేసినా వ్యవసాయ రంగంపై ఉన్న మక్కువతో కొబ్బరి తోటలు సాగు చేశారు. సాంప్రదాయ పంటలకు భిన్నంగా వినూత్నంగా మండల పరిధిలోని తోటకనుమ సమీపంలో ఐదు ఎకరాల సొంత పొలంలో తక్కువ నీటితో ఒక్కసారి పెట్టుబడితో 14 సంవత్సరాలు ఫలసాయం అందించే 'డ్రాగన్ ఫ్రూట్' ను సాగు చేస్తున్నారు. ఏడాదికి ఒకసారి పంట నాలుగు నుండి ఐదు నెలల పాటు దిగుబడి ఉంటుందన్నారు. మేలు జాతి వంగడం టెల్సిన్ రకం పోల్ అండ్ రింగ్ పద్ధతిలో మొక్కలు నాటినట్లు వారు తెలిపారు. జిల్లాలో ఈ రకం వంగడాలు ఇద్దరు రైతులు మాత్రమే సాగు చేయడం గమనార్హం. సంవత్సరానికి 15 టన్నులు దిగుబడి వస్తోందని ఎకరాకు 7 నుండి 8 లక్షల వరకు ఆదాయం లభిస్తుందన్నారు. రోగుల్లో ప్లేట్‌లెట్లు పెంచడానికి, బిపి, షుగర్ పేషంట్స్ లో రోగ నిరోధక శక్తిని పెంచడానికి ఎంతోఉపయోగపడుతుందన్నారు. దీనితో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల్లో వీటికి మంచి డిమాండ్ ఉందన్నారు. దుబాయ్ వంటి దేశాలకు తాను పండించిన పంటను ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. చదువుకున్న యువత వినూత్న రీతుల్లో ఆలోచించి పదిమందికి ఉపయోగపడేలా స్వయంగా ఎదిగేందుకు మన ప్రాంతంలో పుష్కలంగా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు రావాలన్నదే తన ఆలోచన అని 'ప్రజాశక్తి'కి తెలిపారు.

దేశభక్తి పెంపొందించేందుకే జాతీయ గీతాలాపన

ఆరేళ్లుగా ప్రతిరోజూ ఆలాపన

ప్రజాశక్తి- పుంగనూరు: జాతీయ గీతంపై భక్తిని పెంపొందించేందుకు ప్రతిరోజు జాతీయ గీతాలాపన జరుగుతోంది. ఆరు సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రతిరోజూ జాతీయ గీతాన్ని ఆలాపిస్తున్నారు. ఐదేళ్లుగా సమయం తప్పకుండా జాతీయ గీతాన్ని రోజుకు ఒకసారి పట్టణమంతా ఆలాపించే విధానం కొనసాగుతోంది. పుంగనూరు పట్టణంలో ప్రతిరోజు ఉదయం 8 గంటలకు జాతీయ గీతం ఆలాపన చేపడతారు. ఈ కార్యక్రమం 15 ఆగస్టు 2017 నుండి ప్రారంభించారు. దీనికి ప్రధానంగా పట్టణానికి చెందిన న్యాయవాది, జర్నలిస్టు

జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న అధికారులు, ప్రజలు (ఫైల్ ఫొటో)



పిఎన్ఎస్.ప్రకాష్ ఆలోచనలతో ఓ కమిటీని అప్పట్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉన్నతమైన లక్ష్యంతో ప్రారంభించారు. అప్పటి నుండి ఇప్పటివరకు దిగ్విజయంగా ప్రతినిత్యం కొనసాగుతోంది.

ప్రధానంగా ప్రజల్లో యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అప్పట్లో ఉన్న మున్సిపల్ కమిషనర్ కేఎల్.వర్మ ఆధ్వర్యంలో పట్టణంలో ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిటీ సొంతనిధులతో పట్టణంలో 20 హార్న్లు ఏర్పాటు చేసి పట్టణమంతా వినిపించేలాగా కార్యక్రమాన్ని చేపట్టారు. 60వేలు జనాభా ఉన్న పుంగనూరు మున్సిపల్ కేంద్రంలో మతాలు, కులాలతో సంబంధం లేకుండా జాతీయ గీతాన్ని గౌరవిస్తూ ఉదయం ఏడు గంటల 55 నిమిషాలకు సైరన్ వస్తుంది. కచ్చితంగా ఎనిమిది గంటలకు జాతీయ గీతం ఆలాపన రావడం జరుగుతుంది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి సూచనలతో ప్రజలు, పోలీసులు సహాయంతో కార్యక్రమం నిరంతరం జరుగుతున్నది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 1919 సంవత్సరం మదనపల్లిలో బీటీ కళాశాల గీతం తొలిసారిగా రవీంద్రనాథ్ ఠాగూర్ అనువాదం చేసి పాడించగా నేడు పుంగనూరులో వేలాదిమంది జనగణనను ఆలపించుతున్నారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
విద్యాసాగర్, పి.ఆర్.ఎ.ఇ,
బైరెడ్డిపల్లి

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

అనిత ప్రిన్సిపల్,
కమ్మనిపల్లి మోడల్ స్కూల్, బైరెడ్డిపల్లి

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
కె.జి.బి.వి. పాఠశాల సిబ్బంది
కమ్మనిపల్లి, బైరెడ్డిపల్లి మండలం

పుంగనూరు ఆవుకు భలే గిరాకీ

ప్రజాశక్తి -పుంగనూరు

పుంగనూరు ఆవుకు దేశవ్యాప్తంగా భలే గిరాకీ ఉంది. ఎత్తు మూడు అడుగులు మాత్రమే ఉంటూ ముద్దుగా ఆకర్షనీయంగా ఉంటుంది. విలువ మాత్రం లక్షల్లో పలుకుతుంది. యాదవ కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు కూడా పుంగనూరు రకం పొట్టి ఆవును ఇంటిలో పెట్టుకొని పోషిస్తుంటారు. కేంద్ర ప్రభుత్వం పుంగనూరు ఆవుకు ప్రత్యేక స్థానం కల్పించింది. పోస్టల్ శాఖ ద్వారా పుంగనూరు పొట్టి రకం ఆవును స్టాంపులలో ముద్రించారు. పుంగనూరు ఆవు కాలు పొట్టిగా ఉండి, ఎత్తు 70 నుంచి 90 సెంటీమీటర్లు మాత్రమే ఉంటాయి. గతంలో వేలల్లో పలికే ఆవు ప్రస్తుతం మూడు లక్షల నుంచి 5 లక్షల వరకు ధర పలుకుతోంది. ఈ పొట్టి రకం ఆవును నిత్యం పూజిస్తే ఐశ్వర్య ఆరోగ్యాలు సిద్ధిస్తాయని చాలామంది విశ్వాసం. పుంగనూరు ఆవుకు వాసన పసిగట్టే సామర్థ్యం ఉంది. ఈ సామర్థ్యంతో ఎక్కడికి వెళ్లినా తిరిగి అదే మార్గంలో వచ్చేయగలవు. ఈ జాతి ఆవులు ఎంతటి ఎండనైనా ఎలాంటి చలినైనా తట్టుకుని జీవించగలవు. సాధారణంగా ఇవి రెండు అడుగులు నాలుగు అంగుళాల నుంచి మూడు అడుగుల వరకు ఎత్తు పెరిగి 250కేజీలు బరువు కలిగి ఉంటాయి. పుంగనూరు ఆవు అంటే పొట్టిగా, కాళ్లు బలిష్టంగా, తోక భూమికి అందే విధంగా ఉంటుంది. ఈ ఆనవాళ్లను చూసి పుంగనూరు ఆవు అని గుర్తిస్తారు. పుంగనూరు ఆవు పాలలో మంచి ఔషధ గుణాలు ఉన్నాయి. సాధారణ ఆవు పాలతో పోలిస్తే వెన్న శాతం కూడా 6 నుంచి 8 శాతం వరకు ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా తక్కువ పాలు ఇచ్చిన వెన్న శాతం ఎక్కువగా ఉంటుందని చెబుతారు. ఈ ఆవు పాలు రుచికరంగా ఉంటాయని కొవ్వు పదార్థాలు తక్కువ ఉంటాయని సాంప్రదాయ వైద్య విధానంలో ఈ ఆవు పాలు వినియోగిస్తారట. అందుకే ఆంధ్రప్రదేశ్లో కొందరు పుంగనూరు ఆవు ను ప్రత్యేక శ్రద్ధతో ఇండ్ల వద్ద పోషిస్తున్నారు.